RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 37 శనివారం 13 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై
## సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

- టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు
- గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యత
- శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి
- బాసర నుంచి భద్రాచలం వరకు అనువైన ఘాట్స్ ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్



గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ - మిగతా 2 లో

## నడుస్తున్నది సర్కారా? సర్కసా?

- యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నారని వెల్లడి
- హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో - మిగతా 2 లో


## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

- ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన సీపీ రాధాకృష్ణన్
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ప్రమాణం చేయించారు.
- ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతోపాటు ధన్‌ఖడ్, చంద్రబాబు హాజరు




## జాతుల ఘర్షణల తర్వాత
## మణిపుర్‌కు తొలిసారి ప్రధాని మోదీ

- మణిపూర్‌లో హింసాత్మక ఘటనల తర్వాత తొలిసారి వెళ్తున్న ప్రధాని
- మోదీ మణిపుర్ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- రాష్ట్రంలో మొత్తం 7వేల 3 వందల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- ప్రధాని మోదీ చురాచంద్‌పూర్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారు
- మైతేయ్-కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో చురాచంద్‌పుర్ తీవ్రంగా నష్టపోయింది
- 260 మందికి పైగా ఇక్కడ బలయ్యారు, వేలమంది నిరాశ్రయులయ్యారు



జాతుల మధ్య ఘర్షణలతో రావణకాష్టంలా మారిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటించనున్నారు. ఘర్షణలు ప్రారంభమై రెండున్నరేళ్లు పూర్తైనా మోదీ అక్కడ పర్యటించకపోవడం తీవ్ర విమర్శలకు తావిచ్చిన వేళ ఆయన అక్కడ పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ పర్యటనపై చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్నా ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన మణిపుర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయెల్ ప్రధాని చురాచంద్‌పూర్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 7వేల 3 వందల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అనంతరం పీస్‌గ్రౌండ్‌లో మణిపుర్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు. తర్వాత రాజధాని ఇంఫాల్ వెళ్లి అక్కడ 12 వందల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారని - మిగతా 2 లో

### అల్బేనియాలో మొట్టమొదటి 'ఏఐ' మంత్రి




- అవినీతిపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అస్త్రం
- ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐకి మంత్రి పదవి
- 'డియెల్లా' పేరుతో వర్చువల్ మంత్రి నియామకం

## జగన్ అసెంబ్లీకి రావాలి

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్
- ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి
- తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- వైసీపీ రాజ్యాంగం తమ ప్రభుత్వంలో చెల్లదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు



భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. - మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై
## ప్రణాళిక ఆవిష్కరణ


- 2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు
- వే2న్యూస్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం
- ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 10 లక్షలు దాటించడమే టార్గెట్
- సూపర్ సిక్స్‌తో సంక్షేమం, ప్రణాళికలతో అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- 'వికసిత్ భారత్-2047'కు అనుగుణంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సిద్ధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు



రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యమని, ఇందుకోసం ఒక స్పష్టమైన, బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 2034 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని రూ. 57 లక్షల కోట్లకు, ప్రతి వ్యక్తి తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు చేర్చడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'వే2న్యూస్ సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన, 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను ఆవిష్కరించి, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కేవలం విజన్ రూపొందించడంతోనే - మిగతా 2 లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ
## 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- రూ.5 లక్షల కోట్ల భూముల కోసమే ప్రైవేటీకరణ కుట్ర అంటూ షర్మిల ఆరోపణలు
- బీజేపీకి టీడీపీ, జనసేన, వైసీపీల పూర్తి సహకారం ఉందని ఆగ్రహం
- స్టీల్ ప్లాంట్ కోసం ఏపీ ఎంపీలు ఏకమవ్వాలని పిలుపు
- ఉక్కు పరిశ్రమ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టీకరణ




విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్' చేపట్టారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ భూములను కైవసం చేసుకునేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ఎంబీ - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆధార్‌కు ఆమోదం



బిహార్‌లో సమగ్ర ప్రత్యేక సవరణ (సర్)కు ఎన్నికల సంఘం ఉపక్రమించిన 77రోజుల తరువాత, ఓటర్ల జాబితాలో 65 లక్షల ఓట్లు తొలగించిన అనంతరం, చెల్లుబాటయ్యే ఒక గుర్తింపుగా ఆధార్‌ను పరిగణనలోకి తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్నికల సంఘం ఎట్టకేలకు, అయిష్టంగానే ఆమోదించింది. ఇకమీదట, ఆధార్‌ను కూడా ఓ ఆధారంగా స్వీకరించండి అంటూ బిహార్‌లో ఉన్న తన ఎన్నికల ప్రధానాధికారికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఒక తీవ్ర సమస్యను సుప్రీంకోర్టు ఇలా పరిష్కరిస్తూనే ఆధార్ పౌరసత్వ ధ్రువీకరణ కాదన్న ఎన్నికల సంఘం వాదననే పునరుద్ఘాటించింది. అంతేకాదు, బిహార్ అక్రమవలసదారులకు నిలయం అంటూ ఎన్నికల సంఘం పదేపదే కోర్టును హెచ్చరిస్తూ వచ్చిన నేపథ్యంలో, ఒక పౌరుడి ఆధార్ అసలైనదో, నకిలీదో నిర్ధారించే అధికారాన్ని కూడా సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికే ఇచ్చింది. ఈ దేశంలో పుట్టిన ప్రతీవ్యక్తి ఉనికినీ, మనుగడను నిర్ధారిస్తున్న, ప్రతీ అవసరాన్నీ తీరుస్తున్న ఆధార్‌ను 'సర్'లో మాత్రం సర్వోన్నత న్యాయస్థానం పన్నెండో స్థానంలో ఉంచింది. ఒక వ్యక్తిని ఓటరు లిస్టులో చేర్చడానికీ లేదా తొలగించడానికి ఎన్నికలసంఘం గుర్తించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో ఆధార్ ఎట్టకేలకు అడుగున చేరింది. బిహార్‌లో దాదాపుగా ప్రజలందరి దగ్గరా ఉన్న ఒక గుర్తింపు పత్రాన్ని తాను గుర్తించేది లేదంటూ ఎన్నికల సంఘం తీవ్రంగా పోరాడింది. అభ్యంతరం ఏమిటంటూ సుప్రీంకోర్టు కూడా పలుమార్లు ప్రశ్నించింది. గుర్తించి తీరాల్సిందేనంటూ మొన్న విస్పష్టమైన ఆదేశాలు జారీచేసేలోగా కనీసం మూడుసార్లు న్యాయస్థానం ఆధార్‌ను చేర్చమంటూ ఈసీని కోరింది. ఒక లబ్ధిదారుగా ప్రయోజనాలు పొందడానికి అది పనికొస్తుందేమో కానీ, పౌరసత్వ ధ్రువీకరణ పత్రం కాబోదని ఈసీ వాదన. శాశ్వత నివాసం, కులం, పాస్‌పోర్టు సహా ఎన్నికల సంఘం ప్రకటించిన పదకొండు డాక్యుమెంట్లనూ పొందడానికి మూలాధారంగా ఉపకరిస్తున్న ఆధార్, ఓటుహక్కుకు ఎందుకు పనికిరాకుండా పోయిందన్నది అసలు ప్రశ్న. తాను స్వయంగా జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డును కూడా ఎన్నికల సంఘం కాదంటూ వచ్చింది. జాబితాలో చేర్పులు జరగాలి కానీ, మూకుమ్మడి తొలగింపులు కాదు అంటూ ఒక దశలో న్యాయస్థానం చిరాకుపడి, ఆధార్, ఓటరు కార్డు విషయంలో మరింత ఒత్తిడి తీసుకువచ్చింది కూడా. 65లక్షల మంది ఓటర్లను తొలగించిన ముసాయిదాను బహిరంగపరచాలన్న కోర్టు సూచనను కూడా, ఇది ఉపకారం కంటే అపకారమే చేస్తుందంటూ ఎన్నికల సంఘం తిరస్కరించింది. అయితే, అభ్యంతరాలు తెలియచేయడానికి అప్పటివరకూ ఉన్న సెప్టెంబరు 1 గడువును పొడిగించడానికి మాత్రం ఒప్పుకుంది. చివరకు కోర్టు కూడా ఆధార్ చట్టం ప్రకారం అది సిటిజెన్‌షిప్ ప్రూఫ్ కాదంటూనే, ఐడీప్రూఫ్‌గా వాడవలసిందేనంటూ వివాదాన్ని ముగించింది. ఎన్నిసార్లు చెప్పినా వినని ఎన్నికల సంఘం కూడా అయిష్టంగానే సరేనంది. అక్రమ వలసదారులను జాబితాలో చేర్చాలని ఎవరూ కోరుకోరు, అంతమాత్రాన అసలుసిసలు పౌరులకు ఏదో ఒక డాక్యుమెంట్ లేదన్న కారణంగా అన్యాయం జరగకూడదు, అనర్హుడుగా మిగిలిపోకూడదు అంటూ సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్య ఎంతో ఉన్నతమైనది. ఇప్పటివరకూ ఓటరు జాబితాలో ఉంటూ, దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలను అధికారంలో కూచోబెట్టిన లక్షలాది ఓటర్ల పేర్లు ఈ సమూల ప్రక్షాళన కార్యక్రమంలో గల్లంతైన మాట నిజం. ఆధార్‌ను ఆమోదించాలన్న కోర్టు ఆదేశాలతో ఎంతోమందికి న్యాయం జరిగే అవకాశాలు ఇప్పుడు పెరిగాయి. ఇక, నకిలీ ఆధార్‌లు ఉంటాయనీ, వాటిని నిగ్గుతేల్చవచ్చునంటూ న్యాయస్థానమే అధికారాలు అప్పగించిన నేపథ్యంలో, ఏ మాత్రం తేడాపాడాలున్నా అధికారులకు కాదుపొమ్మనే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయి. ప్రతీ 1500మంది స్థానంలో ఇప్పుడు 1200మందికి ఓ పోలింగ్‌బూత్ కేటాయిస్తున్నందున వాటిసంఖ్య 77వేల నుంచి 91వేలకు పెరిగిందనీ, బూత్‌లకు కొత్తనెంబర్లు వచ్చాయనీ, ఆధార్ ఆధారంగా తిరిగి జాబితాలో చేరాలనుకుంటున్నవారు కొత్త బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో)తో వ్యవహరించవలసి ఉంటుందని వార్తలు వింటున్నాం. అత్యధిక నిరక్షరాస్యత ఉన్న బిహార్‌లో మరో పదిహేనురోజుల్లోగా ఈ పనంతా ఎంత సవ్యంగా పూర్తవుతుందో తెలియదు. ఆధార్‌ను గుర్తించాలంటూ పోరాడుతున్నవారంతా అక్రమవలసదారుల పక్షాన ఉన్నట్టేనని కోర్టులో బలంగా వాదించిన ఎన్నికల సంఘం, సుప్రీం ఆదేశాలను ఎంత సమర్థంగా అమలు చేస్తుందో చూడాలి.

## జగన్ అసెంబ్లీకి రావాలి

**మొదటిపేజీ తరువాయి** – ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు

**మొదటిపేజీ తరువాయి** – భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బీజేపీ నాటకాలు ఆడుతోంది. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు బీజేపీకి వత్తాసు పలుతుకున్నారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు... స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం టీడీపీ ఎంపీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు వాజ్‌పేయి హయంలో ప్రైవేటీకరణ చేయాలని అనుకుంటే అడ్డుపడ్డాను అని ఆయన గొప్పలు చెప్పారు. మరి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు. బీజేపీ ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉందంటే, అది ఆంధ్ర ఎంపీలు ఇచ్చిన మద్దతుతోనే. టీడీపీ, జనసేన బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే.. వైసీపీ రహస్య పొత్తు పెట్టుకుంది. స్వార్థ రాజకీయాల కోసం అందరు కలిసి బీజేపీని మోస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీల మధ్య ఐకమత్యం లేదు. పార్లమెంట్ వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నాం అంటే ఒక్కరు మాట్లాడలేదు. పోలవరం ఎత్తు తగ్గించాం అని చెప్పినా ఐకమత్యం లేదు. ప్రజాస్వామయంగా ఎన్నికైన ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. విశాఖ స్టీల్ భూముల విలువ రూ.4 లేదా 5 లక్షల కోట్లు. 20 వేల ఎకరాల కోసం ప్రధాని మోదీ ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్ చేపట్టారు. అందుకే రా మెటీరియల్ ఇవ్వడం లేదు... క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు... లాజిస్టిక్స్ ఇవ్వడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతోంది. పార్లమెంట్ వేదికగా రాష్ట్ర ఎంపీలు అందరూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యమం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కోసం కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది" అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై ప్రణాళిక ఆవిష్కరణ



**మొదటిపేజీ తరువాయి** – సరిపెట్టకుండా, దాన్ని ఆచరణలో సాధ్యం చేసే దిశగా పనిచేయాలి. జాతీయ స్థాయిలో 'వికసిత్ భారత్-2047'కు అనుగుణంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సిద్ధం చేశాం. ఈ లక్ష్యాలను సాధించడం అసాధ్యమేమీ కాదు. కచ్చితమైన ఆలోచన, బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే" అని అన్నారు. రాష్ట్రంలోని భాగస్వాములందరినీ కలుపుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాలను ఆయన ప్రజల ముందుంచారు. "ఈ ఏడాది, గత ఏడాది రెండంకెల వృద్ధి సాధించగలిగాం. ఇదే స్ఫూర్తితో 2028-29 నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీని రూ. 29.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేరుస్తాం. ఆ తర్వాత, 2034 నాటికి జీఎస్‌డీపీని రూ. 57.21 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. ఈ మెగా డ్రీమ్‌ను నిజం చేసే బాధ్యతను ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "ఒకప్పుడు భారతీయులకు ప్రపంచంలో సరైన గుర్తింపు లేని సమయంలో, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా చేపట్టిన సంస్కరణలతో దేశ ప్రగతి పరుగులు పెట్టింది. 2038 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 స్థానానికి చేరుకుంటుంది. ఇందులో తెలుగువారి పాత్ర కీలకంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. తాను గతంలో అమలు చేసిన విజన్ 2020 సాకారమైన తర్వాత కూడా ఇంకా కొందరు అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామని చంద్రబాబు స్పష్టం చేశారు. "భారత్ లాంటి దేశంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, సంపద సృష్టి ద్వారా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయిస్తాం. నేను కేవలం రాజకీయాల గురించే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి చెందేది కాదు, విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టించి, దాన్ని పేదలకు పంచుతున్నాం" అని వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవుతారని, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతుందని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జాతుల ఘర్షణల తర్వాత మణిపుర్‌కు తొలిసారి ప్రధాని మోదీ



**మొదటిపేజీ తరువాయి** – పేర్కొన్నారు. మైతేయ్-కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో చురాచంద్‌పుర్ తీవ్రంగా నష్టపోయింది. 260 మందికి పైగా ఇక్కడ బలయ్యారు. వేలమంది నిరాశ్రయులయ్యారు. సెప్టెంబర్ 13-15 మధ్య మోదీ మిజోరాం, మణిపుర్, అసోం, పశ్చిమ బంగాల్, బిహార్‌లలో పర్యటిస్తారు.

**మోదీ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్**

ఇదిలా ఉండగా మోదీ మణిపుర్ పర్యటనను కాంగ్రెస్ స్వాగతించింది. ఇప్పటికైనా మోదీ పర్యటించడం సంతోషించదగ్గ విషయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గుజరాత్?లోని? జునాగఢ్? పర్యటన సందర్భంగా రాహుల్? ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు మోదీ టూర్?ను మెచ్చుకుంటూనే, మరోవైపు ఓటు చోరీ విషయంలో విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రధాన సమస్య ఓటు చోరీ అని, హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

**ఇది ప్రజలను అవమానించడమే!**

మరోపక్క మోదీ పర్యటనను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ మణిపుర్?లో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటిస్తున్నారని , అంత తొందరపాటు ప్రయాణం ద్వారా ఆయన ఏమి సాధించాలని ఆశిస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఈ పర్యటన 29 నెలలుగా తన కోసం ఎదురుచూసిన మణిపుర్? ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. మోదీ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. చురాచంద్‌పుర్ జిల్లాలో ఎయిర్?గన్‌లను నిషేధించింది. ప్రధాన ప్రాంతాలైన ఇంఫాల్?లోని దాదాపు 237 ఎకరాల కాంగ్లా కోట, చురాచంద్?పుర్?లోని పీస్? గ్రౌండ్? చుట్టూ రాష్ట్ర, కేంద్ర దళాలను పెద్ద సంఖ్యలో మోహరించింది. అధికారులు పలు చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**మోదీ పర్యటన రాష్ట్ర ప్రజల అదృష్టం**


మణిపుర్?కు చెందిన రాజ్యసభ ఎంపీ లీషెంబా సనాజావోబా మోదీ మణిపుర్?లో పర్యటించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ఇలాంటి సమయంలో ఏ ప్రధాని కూడా రాష్ట్రాన్ని సందర్శించి ప్రజల మాట వినలేదన్నారు. మరోపక్క మోదీ పర్యటనను కుకీ- జో తెగ?లు స్వాగతించాయి. ఇదొక అరుదైన ఘట్టంగా అభివర్ణించాయి.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం



**మొదటిపేజీ తరువాయి** – భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతులు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అయిదే జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది. సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ కూటమి రంగంలోకి దింపగా, ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ముందుకు నుంచి ఉన్న అంచనాల తగ్గట్లు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడు ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. రాధాకృష్ణన్‌తో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయించారు. అయితే రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖఢ్ బహిరంగ కార్యక్రమంలో కనపడడం తొలిసారి.ò

## అల్బేనియాలో మొట్టమొదటి 'ఏఐ' మంత్రి



**మొదటిపేజీ తరువాయి** – ప్రభుత్వ పాలనలో అవినీతిని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో అల్బేనియా ప్రభుత్వం ప్రపంచంలోనే ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. దేశ చరిత్రలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కు మంత్రి పదవిని అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. 'డియెల్లా' అనే పేరుతో ఈ ఏఐ డిజిటల్ మంత్రిని తమ మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు అల్బేనియా ప్రధాని ఎడి రామ గురువారం ప్రకటించారు. ప్రభుత్వ టెండర్ల ప్రక్రియలో అవినీతికి ఏమాత్రం ఆస్కారం లేకుండా చేయడమే 'డియెల్లా' ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. "ప్రభుత్వ టెండర్లకు సంబంధించిన అన్ని నిర్ణయాలను ఇకపై డియెల్లానే పర్యవేక్షిస్తుంది. దీనివల్ల టెండర్ల కేటాయింపులో 100 శాతం పారదర్శకత సాధ్యమవుతుంది. ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతి పనిలోనూ పూర్తి స్పష్టత ఉంటుంది" అని ఆయన వివరించారు. ప్రస్తుతం వివిధ మంత్రిత్వ శాఖల పరిధిలో ఉన్న టెండర్ల నిర్ణయాధికారాన్ని దశలవారీగా ఈ ఏఐకి బదిలీ చేయనున్నట్లు తెలిపారు. 'డియెల్లా' అంటే స్థానిక భాషలో సూర్యుడు అని అర్థం. ఈ ఏడాది జనవరి నుంచి ఇది ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తోంది. దీనిని సంప్రదాయ అల్బేనియా దుస్తులు ధరించిన మహిళ రూపంలో చిత్రీకరిస్తున్నారు. యూరోపియన్ యూనియన్‌లో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న అల్బేనియాకు అవినీతి ఒక ప్రధాన అవరోధంగా మారింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన అవినీతి సూచీలో 180 దేశాల జాబితాలో అల్బేనియా 80వ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలోనే అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం సాంకేతికతను ఆయుధంగా ఎంచుకుంది.

## నడుస్తున్నది సర్కారా? సర్కసా?



**మొదటిపేజీ తరువాయి** – బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్



**మొదటిపేజీ తరువాయి** – ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివా హకంలోని ఆలయా లను క్షేత్రస్థాయిలో సంద ర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# హెచ్చరిక - తెలంగాణకు భారీ వర్ష సూచన

### తెలంగాణకు వాతావరణ కేంద్రం భారీ వర్ష సూచన
### రెండు రోజుల పాటు రాష్ట్రంలో వానలు
### పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. గురువారం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షానికి చెరువులు, సరస్సులు, కుంటలు నిండి కుండలా మారాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్? వాతావారణ కేంద్రం తెలిపింది. దీంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుమలు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే వీలుందని వివరించింది. మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

**ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ :**

ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది.

విద్యార్థినులను ఇళ్లకు పంపిన స్కూల్ సిబ్బంది : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్?లో భారీ వర్షం కురిసింది. సైదాపూర్ మండలంలో చెరువులు, కుంటలు నిండిపోయి అలుగు పారుతున్నాయి. ఆదర్శ వసతి గృహ పాఠశాలలోకి భారీగా నీరు చేరింది. విద్యార్థినులు అందులోనే చిక్కిపోయారు. ఉపాధ్యాయుల సహాయం చేసి వారిని బయటకు తీసుకొచ్చారు. తల్లితండ్రుల సహాయంతో వారిని ఇళ్లకు పంపించారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హుజూరాబాద్?లోని చిలుక వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. హుజూరాబాద్?లోని కొన్ని ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హుజూరాబాద్?లోని బుడగజంగాల కాలనీలోకి భారీగా వర్షపు నీరు చేరింది. కొన్ని ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

**వాగు దాటుతుండగా :**

రాష్ట్రంలో పలు చోట్ల గురువారం(రాత్రి) కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ తాళ్లవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గ్రామానికి చెందిన రాకేశ్ అనే వ్యక్తి వాగు దాటుతుండగా వాహనంతో పాటు వాగులో చిక్కుకున్నాడు. మూడో పిల్లర్ వరకు కొట్టుకుపోయి అక్కడ పిల్లర్ పట్టుకొని అరుపులు వేశాడు. దీంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బంది, స్థానికుల సాయంతో బయటకు తీశారు.

# "ట్రిపుల్ ఆర్ వద్దురా.. వ్యవసాయ భూములే ముద్దురా"

## ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలంటూ చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడి

## జాతీయ రహదారిపై రాస్తారోకో....నాయకుల అరెస్టు తో పరిస్థితి ఉద్రిక్తం





**చౌటుప్పల్ సెప్టెంబర్ 12:- (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీవో ఆఫీస్ ముట్టడించిన ట్రిబుల్ ఆర్ భూమి కోల్పోతున్న నిర్వహితులు ఉత్తర భాగం అలైన్మెంట్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయాన్ని భూ నిర్వాసితులు శుక్రవారం ముట్టడించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టు కింద భూములు, ప్లాట్లు కోల్పోతున్న చౌటుప్పల్, వలిగొండ, సంస్థాన్ నారాయణపురం, గట్టుప్పల్, భువనగిరి మండలాలకు చెందిన భూ నిర్వాసితులు వందలాది మంది ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. "ట్రిపుల్ ఆర్ వద్దురా.. వ్యవసాయ భూములే ముద్దురా" అనే నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది. భూ నిర్వాసితుల ధర్నాకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే ఉత్తర భాగం అలైన్మెంటును ఓఆర్ఆర్ కు 40 కి.మీ వద్దకు మార్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ.. పేదల భూములు కొల్లగొడుతూ పెద్దలను కాపాడే కుట్రలకే తాము వ్యతిరేకమన్నారు. ఓఆర్ఆర్ నుండి ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి చౌటుప్పల్ వద్ద కేవలం 28 కిలోమీటర్ల దూరంలోనే అలైన్మెంట్ ఖరారు చేయడం వల్ల చౌటుప్పల్, భువనగిరి వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో విలువైన భూములను రైతులు కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భూమికి భూమి లేదంటే మార్కెట్ ధర ప్రకారం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూములను తీసుకోవాలని అన్నారు. అలైన్ మెంట్ మార్పు అనేదే పెద్ద మోసం: మాజీ ఎమ్మెల్యే పల్లా ప్రభుత్వాలు అనేవి న్యాయబద్ధంగా వివరించాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు ఇంకో మాట మాట్లాడడం మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. దివిస్ పరిశ్రమకు అనుకూలంగా పాలకవర్గం పనిచేయడం చాలా దారుణమని విమర్శించారు. అంతటా 40 కిలో మీటర్లకు భూసేకరణ చేసిన ప్రభుత్వం దివిస్ పరిశ్రమ కోసం అలైన్మెంట్ నే మార్చడం శోచనీయమన్నారు. తక్షణమే అలైన్మెంట్ మార్చి పేద రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి చెరుపల్లి సీతారాములు ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం, ప్లాట్లు ఇళ్ల స్థలాలు కోల్పోతున్న వారికి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెరుపల్లి సీతారాములు కోరారు. పెద్దలను కాపాడడం కోసం ప్రభుత్వ పెద్దలు పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కి పాలాభిషేకం చేస్తాం గంగిడి మనోహర్ రెడ్డి ఉత్తర భాగం ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి పేద రైతులకు న్యాయం చేస్తే కోమటిరెడ్డి బ్రదర్స్ కు పాలాభిషేకం చేస్తామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనే ఇద్దరు అన్నదమ్ములు చెరో దారిలో వెళ్లడం సరైన పద్ధతి కాదని గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. ఒకాయన మంత్రి, ఇంకొకాయన మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్న వ్యక్తి వీరిలో ఏ ఒక్కరు తలుచుకున్నా ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్పించవచ్చని అన్నారు. ప్రతిపక్ష లో ఉన్నప్పుడు రైతులకు అనుకూలంగా మాట్లాడిన కోమటిరెడ్డి బ్రదర్స్ ఇప్పుడు నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయాలనే ఆలోచన చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు అన్యాయం జరిగితే యుద్ధమే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతులను మోసం చేస్తే ఎంతటి పోరాటాని కైనా సిద్ధమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. భూనిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే 3 రేట్లు ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు గోల్డెన్ ఫారెస్ట్ భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని.. మునుగోడు ఎమ్మెల్యే.. ఆయన అన్న మంత్రి రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దివిస్ పరిశ్రమ వాళ్లు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారిపై రాస్తారోకో....నాయకుల అరెస్ట్ తో పరిస్థితి ఉద్రిక్తం: ట్రిపుల్ ఆర్ ఆర్ భూ నిర్వాసితులు చేపట్టిన ధర్నా.. జాతీయ రహదారిపై రాస్తారోకో ఉద్రిక్తతకు దారి తీసింది. ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో ఉత్తర భాగానికి అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ రైతులు, ప్లాట్ల యజమానులు శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేసిన అనంతరం రైతులు చౌటుప్పల్ లోని 65వ నెంబరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు రైతులు చేపట్టిన రాస్తారోకో కార్యక్రమాన్ని అడ్డుకోవడంతోఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నిర్వాసితులు, అఖిలపక్ష కమిటీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# తెలంగాణ లో టీఎస్పీఎస్సీ నుండి టీజీపీఎస్సీ వరకు గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అసమర్థ పాలకులు

**పాలడుగు శ్రీనివాస్, విద్యార్థి ఉద్యమ నాయకుడు - ఉస్మానియా విశ్వవిద్యాలయం**



**హైదరాబాద్:సెప్టెంబర్ 12:తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో సాధించాలనే కలలతో గ్రూప్-1 పరీక్షల కోసం కష్టపడుతున్నారు. కానీ వారి జీవితాలను గాలికొదిలేసిన ఒక పక్క సమయంవృధా లక్షలు ఖర్చు పెట్టి కోచింగ్ సెంటర్లలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూ ఉంటారు కానీ పాలకుల నిర్లక్ష్యం వలన ఘోర తప్పిదాలు గతంలోనూ ఇప్పుడు కొనసాగుతూనే ఉన్నాయి.గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజ్, సమయపాలన లోపం, నిర్వాహకాల్లో అనుభవం లేకపోవడం వల్ల పరీక్షలు అనేకసార్లు రద్దవ్వడం చూశాం. విద్యార్థులపై ప్రభావం పడినప్పటికీ ప్రభుత్వానికి చింత లేదు. అది ప్రజా పరిపాలన కాదు, నియంతృత్వం నిర్లక్ష్య పాలన.అని అట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చి ఫాంహౌస్ పంపించారు.ఇప్పుడు నూతనంగా ఏర్పడిన ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడుస్తోందా అనే అనుమానం నిరుద్యోగుల్లో మొదలైంది. ఏకంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఫిర్యాదుల నేపథ్యంలో జి.ఓ నంబర్ 29 రద్దు చేయాలని 55 జి.ఓ అమలు చేసి %స్త్రతీశీబజూ%1 పరీక్షలు నిర్వహించాలని నిరసనలు మధ్య ఎగ్జామ్స్ నిర్వహించారు కానీ ఇంగ్లిష్ మీడియం, తెలుగు మీడియం పేపర్ వాల్యుయేషన్ లో గందరగోళం ఇలా హై కోర్ట్ లో కేసులు రికాల్ చేయడం, ఆపై ఫైనల్ షెడ్యూల్ మీద అస్పష్టత %-% ఇవన్నీ విద్యార్థుల భవిష్యత్తును ఒక ప్రయోగశాలగా మార్చేశాయి. ప్రత్యేక రాష్టం లో కూడా దశాబ్ద కాలం గడిచినా, ఒక్క గ్రూప్ 1 పరీక్షను కూడా పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించుకోలేకపోయిన ప్రభుత్వం %-% పాలన పట్ల ఉన్న నిర్లక్ష్యం అశ్రద్ధకు నిదర్శనం.

**1. 2016 గ్రూప్ 2 - నోటిఫికేషన్ రద్దుల గోల**

వేలాది అభ్యర్థులు జీవితాలను అర్థాంతరంగా ఆపి, సమయం, డబ్బు, మానసిక శక్తిని ఖర్చు చేసి ఎదురుచూస్తే %-% పరీక్షల తేదీల మార్పులు, హాల్ టిక్కెట్లు లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, న్యాయపోరాటాలు ఇవే మిగిలినవు.

**2. గ్రూప్ 1 (2022-2024) %-% వ్యవస్థల విలయం:**

చేత నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పూర్తిగా నిందల ముసుగులో అయిపోయింది. ఓసారి %వావీ=% బబుల్స్ వల్ల, మరోసారి పేపర్ లీక్ అనుమానాలు, ఆపై కోర్టులో విచారణ, ఈ మార్జిన్‌లో పలు ప్రభుత్వ నిర్ణయాలు అభ్యర్థులకు అవమానంగా మారాయి.

**3. నాటి,నేటి పాలకుల వైఫల్యం - ఎలాంటి మార్పు లేక పాత పాటే!**

పాత ప్రభుత్వం తప్పు చేసిందని కొత్త ప్రభుత్వం చెప్పుకుంటోంది. కాని న్యాయం చేసిన విధానం ఏది? పాత ప్రభుత్వం ఆరోపణలకు గురైతే, ఇప్పుడు కూడా అదే నిర్లక్ష్యం కొనసాగుతోంది."తెలంగాణవాళ్లకు అడ్మినిస్ట్రేషన్ రాదు" అన్న ఆంధ్ర పాలకుల మాటలు నిజమవుతున్నాయా అనే అనుమానం వచ్చేటంత పని జరుగుతోంది.

**అభ్యర్థులకు ప్రశ్నలు - ప్రభుత్వానికి సమాధానాలున్నాయా?**

- పరీక్షలు ఎందుకు లీకవుతున్నాయి?
- ప్రతిసారీ బబుల్స్, టెక్నికల్ లోపాలేనా కారణం?
- ఎలాంటి అదనపు భద్రతా వ్యవస్థలు లేకుండా పరీక్షల నిర్వహణ ఎందుకు?
- బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

**ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితాలు:**

- అభ్యర్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు.
- కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది.
- విద్యార్థులు ఇతర ప్రైవేట్ నోటిఫికేషన్ల వైపు వెళుతున్నారు.
- ప్రభుత్వ నైపుణ్య వ్యవస్థపై నమ్మకం తగ్గుతోంది.

**తీర్మానం - ఇది రాజకీయ పోరాటం కాదు, ఇది నిరుద్యోగుల భవిష్యత్తు కోసం పోరాటం.**

- గ్రూప్ పరీక్షలు బలమైన, పారదర్శక వ్యవస్థ ద్వారా జరగాలి.
- అడ్మినిస్ట్రేటివ్ వ్యవస్థలో చిత్తశుద్ధి ఉండాలి.
- అధికారుల నిర్లక్ష్యం మూలంగా వచ్చిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.
- అభ్యర్థులకు ఖచ్చితమైన, తేలికైన పరిష్కార మార్గాలు చూపాలి.

తెలంగాణ గడ్డ - పోరాటాల గడ్డ. విద్యార్థుల జీవితాలతో ఆటలాడే పాలకులను చరిత్ర క్షమించదు.

ఇప్పటికైనా రాజకీయ లాభాలకోసం పరీక్షలతో రాజకీయం చేయడం మానేయాలి.యావత్ తెలంగాణ సమాజం ప్రశ్నిస్తున్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 130 మంది మందు బాబులకు జరిమానా

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

## వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్




**వేములవాడ,సెప్టెంబర్ 12 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 130 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 130 మందిలో 70 మంది ద్విచక వాహనదారులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు,30 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి 5000,30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్,రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వేములవాడ పట్టణ పరిధిలోని పాన్ షాప్,కిరాణా షాప్‌లలో పోలీసు నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు

## గంజాయి,ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న,ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

## టాస్కోర్స్ ఎస్.ఐ శ్రీకాంత్





**వేములవాడ,సెప్టెంబర్ 12 (తెలంగాణ సేన) :** జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్కోర్స్ ఎస్.ఐ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అటు అంగన్వాడీ కేంద్రంలో - ఇటు సంచార జాతుల వారి మధ్యలో స్కై ఫౌండేషన్ వేడుకలు



**హైదరాబాద్, తెలంగాణ సేన :** స్కై ఫౌండేషన్ సంస్థ స్థాపించి పదమూడు సంవత్సరాలు దాటినా సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి, రకరకాల తినుబండారాలు, నోట్ పుస్తకాలు, పలకలు, బలపాలు, ఇతర స్టేషనరీ వస్తువులు, బహుమతులు అందించాము, అలానే రోడ్ల పక్కన జీవనం సాగించే సంచారజాతుల వారితో కేక్ కట్ చేయించి, ఆహారం, బహుమతులు అందించాము. ఈ కార్యక్రమంలో స్థాపక అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభ



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ గ్రౌండ్లో శుక్రవారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ బండారు రవికుమార్ హాజరై, ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు, సిపిఎం పార్టీకి అపూర్వ నష్టం అని పేర్కొన్నారు. దేశంలో 80% మంది హిందువులే ఉన్నారని, అదే హిందూ మతం పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ రైతులను, కూలీలను, నిరుద్యోగులను మోసం చేస్తూ అధికారంలో కొనసాగుతున్నారని విమర్శించారు. కేరళలో కమ్యూనిస్టు పాలనలో 90% విద్య, వైద్యం ఉచితంగా అందిస్తుండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆ అవకాశాలు లేవని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పాలన రావాల్సిందేనని, అప్పుడు మాత్రమే ఉచిత విద్య, వైద్యం లభిస్తాయని, నేరాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్మిక సంఘం కన్వీనర్ నాగేశ్వరరావు, కామ్రేడ్ శ్యామల, జూబ్లీహిల్స్ జోన్ సిపిఎం నాయకులు సాయి శేషగిరిరావు, రాపర్తి అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బస్‌స్టాప్ బైకుల పార్కింగ్‌గా మారింది బస్సు కోసం రోడ్డుపై నిలబడ్డ ప్రయాణికులు!






**నిర్మల్: సెప్టెంబర్ 12, తెలంగాణ సేన న్యూస్ :** బోరిగాం లక్ష్మణ చందా: బస్‌స్టాప్ అంటే బస్సులు ఆగే చోటు, ప్రయాణికులు కూర్చొని బస్సు కోసం వేచిచూసే ప్రదేశం. కానీ నగరంలోని ఓ ప్రముఖ బస్‌స్టాప్ వద్ద దృశ్యం పూర్తిగా భిన్నంగా కనిపించింది. బస్‌స్టాప్ మొత్తాన్ని బైకులు ఆక్రమించడంతో, బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది."ఇది మొత్తం రివర్స్ అయిపోయింది" అని అంటున్న ఓ అటుగా వెళ్తున్న ప్రయాణికుడు. "ప్రయాణికుల కోసం ఉన్న చోట బైకులు నిలిపారు%ఔ% బస్సుల కోసం ఉన్న స్టాప్ ప్రయాణికులకు దొరకట్లేదు. ఎక్కడికీ నిలబడాలో అర్థం కావట్లేదు."

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ.

## మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆవిష్కరణ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 12 :** హుజురాబాద్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్. ప్రతి సంవత్సరం నూతనంగా సరికొత్త టెక్నాలజీతో లాంచ్ అయ్యే కెమెరాలను ఫోటో ఎక్స్పోలో ప్రదర్శిస్తారు. కొత్తగా వచ్చిన ఏఐ టూల్స్ కు సంబంధించి వర్క్ షాప్ తో పాటు డిజిటల్ వీడియో మిక్సింగ్ టెక్నాలజీలను అప్డేట్ వర్షన్ లో ఫోటో ఎక్స్పో ఫోటో గ్రాఫర్లకు అవగాహన కల్పిస్తారు. ఇట్టి ఎక్స్పో ఈనెల 19/20 /21 తేదీలలో హైదరాబాదులో జరుగుతుంది. ఫోటో ఎక్స్పో కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటో గ్రాఫర్లు నూతన మెలకువలను నేర్చుకుంటారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలకొక్కుల హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, కోశాధికారి మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, ఆలీ, ఎడ్ల కుమారస్వామి, తో పాటు కోయడ శ్రీశైలం వెంకటయ్య, వేముల శ్రీనివాస్, రమేష్, మురళి, రాజేష్, బిక్షపతి, సృజన్, శ్రీధర్, సంపత్, రవీందర్ రెడ్డి, ఆదిత్య శ్రీనివాస్, పాష లుపాల్గొన్నారు.

# పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు





## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్ష

**నిర్మల్ :సెప్టెంబర్ 12:తెలంగాణ సేన న్యూస్ :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు మరియు ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంలో ఎటువంటి జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఆహార పదార్థాలకు తీపి రుచి రావాలంటే చాలా మంది బెల్లం లేదా పంచదారను వాడుతుంటారు. అయితే ఆరోగ్యపరంగా ఈ రెండింటిలో ఏది మంచిదో తెలుసుకోవడం అవసరం. ఎందుకంటే ప్రస్తుత కాలంలో మనం తినే తీపి పదార్థాల ప్రభావం మన ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోంది. బెల్లాన్ని తక్కువ స్థాయిలో మాత్రమే ప్రాసెస్ చేస్తారు. అది సహజ స్వరూపంలోనే ఎక్కువగా ఉంటుంది. ఇక పంచదార విషయానికి వస్తే.. అది పూర్తిగా రిఫైన్ చేయబడిన పదార్థం. దీని తయారీలో ఉండే సహజ పోషకాలు పూర్తిగా పోతాయి. అందువల్ల ఇది శరీరానికి ఏ ప్రయోజనమూ ఇవ్వదు.. కేవలం తీపి మాత్రమే అందిస్తుంది. బెల్లంలో మన ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు లభిస్తాయి. ఇవి శరీరంలో రక్తహీనతను తగ్గించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మరోవైపు పంచదారలో మాత్రం గ్లూకోజ్ తప్ప వేరే పోషకాలు ఉండవు. బెల్లం సహజమైన లాక్సేటివ్ లా పని చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాత బెల్లం శరీరానికి ఇంకా మెరుగైన ఫలితాలను అందించగలదు. బెల్లంలో ఉండే ఐరన్, మన శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి ఇది మంచి సహాయకారి. బెల్లం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహార పదార్థం. అంటే దీన్ని తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇది మధుమేహ వ్యాధి ఉన్నవారికి మంచిది. ఇక పంచదార విషయానికి వస్తే.. దాని గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. తినగానే రక్తంలో షుగర్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. ఇది ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది ప్రస్తుత కాలంలో మనం తినే రిఫైన్డ్ పంచదారతో తయారైన పదార్థాల వాడకం పెరగడం వల్లే షుగర్, బరువు పెరగడం, గుండె సమస్యలు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. దీని వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావాలు ఎక్కువవుతున్నాయి. తీపి రుచి కోసం పంచదారకు బదులుగా బెల్లాన్ని వాడటం ఆరోగ్యానికి చాలా మేలైన ఎంపిక. బెల్లం సహజంగా తయారవుతూ.. శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో బెల్లాన్ని సరైన విధంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడంలో సహాయపడుతుంది.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి లక్ష్యంతో ముందడుగువేయాలి

**ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్**




**తానూరు, సెప్టెంబర్ 12:తెలంగాణ సేన న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కాలేజీ మరియు %గ్లానూ% హైస్కూల్, తానూరులో మదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రెయినర్ మరియు ఆనందితా ఫౌండేషన్ చైర్మన్ వడేకర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థుల్లో మదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించడం, వాటి దుష్ప్రభావాలను తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం.కార్యక్రమంలో వడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "మదక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయి. వీటి నుండి దూరంగా ఉండి, మంచి లక్ష్యాలను స్థిరంగా పెట్టుకొని చదువులో రాణించాలి," అని విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఆనందితా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్, హెడ్ మాస్టర్ సాయిబాబా, ఉపాధ్యాయులు విజయ్, రాజేందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల గురించి విద్యార్థులకు వివరించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి జీవనశైలిని అవలంబించాలని నిర్ణయించుకున్నారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కార్యక్రమ నిర్వహణకు పూర్తి సహకారం అందించారు.

# 4వ జిల్లాస్థాయి యోగ పోటీలో ప్రతిభ చాటిన వెంకటొల్ల స్రవంతి



**తానూర్ :సెప్టెంబర్ 12:తెలంగాణ సేన న్యూస్ :** తనూర్ మండల కేంద్రంలో ఎమ్ ఎస్ ఆర్ గార్డెన్ లో జిల్లా యోగ అసోషియన్ మరియూ డిస్కావరి డ్రీమ్స్ పాఠశాల యాజాన్యం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 4వ యోగ పోటీలు నిర్వహించారు ఈ పోటీలో తానూర్ మండల కేంద్రంలోని ప్రైవేటు మరియూ ఇతర యోగ శిక్షకులుపాల్గొన్నారు. 30 35 విభాగంలో వెంకటోళ్ళ స్రవంతి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లో రావడంతో ఆమెను జిల్లా యోగ స్థాయి ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పోతన్న, ఉప్పు రవీందర్, అనందిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్, డిస్కావరీ డ్రీమ్స్ పాఠశాల ఉపాధ్యాయులు పెంటజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మౌలిక వసతులను కల్పించాలని వినతి



ముధోల్,12సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) : ముధోల్ మండలంలోని గన్నోర గ్రామంలో నెలకొన్న మౌలిక వసతులను కల్పించాలని గ్రామ వీడీసీ సభ్యులు శుక్రవారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ కు విన్నవించారు.ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు మాట్లాడుతూ గన్నోర గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నా మని తెలియజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం వీడిసి సభ్యులు ఘనంగా శాలువాతో నారాయణరావు పటేల్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, వీడీసీ సభ్యులు భోజేందర్ రెడ్డి, నర్సారెడ్డి, శ్రీకాంత్, రాజు, ప్రసాద్, శ్రీను, వినోద్, సాయి లు,గణేష్,నగేష్, సాయన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# యోగ పోటీల్లో శిశు మందిర్ విద్యార్థి ప్రతిభ




**ముధోల్,12సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) :** జిల్లాస్థాయి యోగ పోటీల్లో ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థి చోర్మారే గీతేష్ ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. శుక్రవారం తానూర్ మండల కేంద్రంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో గీతేష్ పాల్గొని విశేషమైన ప్రదర్శనను కనబరిచారు. దీంతో విద్యార్థికి మెమొంటోను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి యోగ మాస్టర్ కు పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ జడ్పీటీసీ**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ జడ్పీటీసీ,ఫ్యాక్స్ చైర్మన్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**కోనరావుపేట,సెప్టెంబర్ 12 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ జెడ్పీటీసీ,ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతో పాటు వట్టిమల్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులు కలసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ అయిన ఆది శ్రీనివాస్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.అలాగే,ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని,వారి నాయకత్వంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్



**వేములవాడ,సెప్టెంబర్ 12 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో పలు కుల సంఘాల భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుండి ఆర్థిక సహాయం మంజూరు చేపించి, నిధుల మంజూరు పత్రాలను శుక్రవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంఘాల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కుల సంఘాల భవనాలు సామాజిక సమైక్యతకు,యువత అభివృద్ధికి వేదికలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వేములవాడ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి,ప్రజా అవసరాలు తీర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి**

**తంగళ్ళపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ**

**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ సేన) :** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.ద

# మూసీలోకి భారీగా వరద ప్రవాహం..మూసారాంబాగ్ బ్రిడ్జి మరోసారి క్లోజ్



తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. నేడు ఎగువ ప్రాంతాల నుండి వరద ప్రవాహం పోటెత్తడంతో మరోసారి మూసీ ఉగ్రరూపం దాల్చింది. ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారడంతో అధికారులు ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి మూసీ నదిలోకి నీటిని వదిలారు. ఇప్పటికే మూసీలో వరద నీరు ఎక్కువ ప్రవహిస్తుంగా గేట్లు ఎత్తడంతో వరద ఉధృతి మరింత పెరిగింది. ప్రవాహం పెరగటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీలో దాదాపు 8వేల క్యూసెక్కుల వరద ప్రవహిస్తుండటంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని మరోసారి మూసీ వేశారు. బ్రిడ్జిపై రాకపోకలను నిలివేశారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచిస్తున్నారు.

# సేవ్ ఆర్టీసీ.. సంస్థ పరిరక్షణ కోసం కార్మికుల వినూత్న కార్యక్రమం ఆర్టీసీని పరిరక్షించుకునేందుకు

కార్మికులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఇవ్వాలని, విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీ ఆస్తులను ప్రవేటు సంస్థలకు అప్పజెప్పేందుకు సబ్సిడీ ఇవ్వడానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్టీసీని పరిరక్షించుకునేందుకు కార్మికులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్టీసీ నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఇవ్వాలని, విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆర్టీసీ ఆస్తులను ప్రవేటు సంస్థలకు అప్పజెప్పేందుకు సబ్సిడీ ఇవ్వడానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కొల్లాపూర్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు తమ జేబులకు సేవ్ ఆర్టీసీ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. సిబ్బంది ధరించిన బ్యాడ్జిలలో..

1. విద్యుత్ బస్సులలో మార్పులు చేయాలి, జీసీసీ మోడడల్‌ను రద్దు చేయాలి.
2. విద్యుత్ బస్సులను ఆర్టీసీయే కొని నిర్వహించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వాలు ఇవ్వాలి.
3. ఆర్టీసీ గ్యారేజ్‌లను అభివృద్ధి చేయాలి, అవసరమైన శిక్షణ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి.
4. బస్సుల నిర్వహణలో ఆదాయానికి, ఖర్చుకు మధ్య వస్తున్న తేడాను ప్రభుత్వాలే భరించాలి.
5. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా చూడాలి.
6. ప్రజల అవసరాల మేరకు బస్సులను సమకూర్చాలి.
7. అవసరమైన అన్ని పోస్టులలో రిక్రూట్‌మెంట్ జరపాలి, కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి అన్ని పోస్టులను రెగ్యులర్ ప్రాతిపధికన నియమించాలి.
8. అన్ని కేటగిరీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. వేతన ఒప్పందాలను వెంటనే చేసి ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలి.
9. ఆర్టీసీ ఆస్తుల నగదీకరణ నిలిపివేసి వాటిని సంస్థం అభివృద్ధికి ఉపయోగించాలి.
10. సామాజిక భద్రత పథకాలైన పీఎఫ్, ఎస్ఆర్బీఎస్, ఎస్‌బీటీ, సీసీఎస్‌లకు నిధులు ఇవ్వాలి అనే డిమాండ్లను పేర్కొన్నారు.

బ్యాడ్జీలు, వాటిలో ఉన్న అంశాలపై ప్రయాణికులు ఆరా తీస్తున్నారు. దీంతో ఆర్టీసీ పరిరక్షణలో ప్రయాణికులను సైతం భాగస్వామ్యం చేసే కార్యక్రమాన్ని చేసినట్లయింది. కొల్లాపూర్ డిపోకు చెందిన



ఆర్టీసీ కార్మికులే కాక రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సేవ్ ఆర్టీసీ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనట్లు వారు తెలిపారు. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ వారికి సబ్సిడీ ఇస్తూ విద్యుత్ బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ ఆర్టీసీలో ఇప్పటివరకు 575 విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ బస్సులు మారుమూల గ్రామాలకు సైతం నడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు బస్సులు ఆదాయం వచ్చే మార్గాలలో మాత్రమే నడుపుతారని వారు వివరించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రయాణికులు సైతం ముందుకు రావాలన్నారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం ఆర్టీసీని కూడా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని ప్రయాణికులు ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు

# చీరల తనిఖీ పేరుతో దోపిడీ

**డబ్బులిస్తే సెలెక్ట్.. లేదంటే రిజెక్ట్**

**ఏడాదికి సుమారు కోటి వసూలు చేస్తున్నరు**

**చేనేత, పవర్‌లూం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి**

చీరల తనిఖీ పేరుతో సిరిసిల్లలోని చేనేత జౌళి శాఖలో పనిచేస్తున్న జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు (జేటీవో) ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని చేనేత, పవర్‌లూం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతం రవి ఆరోపించారు. డబ్బులు ఇస్తే సెలెక్ట్ చేస్తున్నారని, లేదంటే రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీరల తనిఖీ పేరుతో సిరిసిల్లలోని చేనేత జౌళి శాఖలో పనిచేస్తున్న జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు (జేటీవో) ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని చేనేత, పవర్‌లూం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతం రవి ఆరోపించారు. డబ్బులు ఇస్తే సెలెక్ట్ చేస్తున్నారని, లేదంటే రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిరిసిల్ల సుభాష్‌నగర్‌లోని కార్మిక భవన్‌లో లాల్‌బాహుటా చేనేత పవర్‌లూం కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వంసిరిసిల్లలోనికార్మికులు, ఆసాములకుఉపాధి దొరకాలనిఇందిరా మహిళాస్వశకిచీరలపథకాన్ని ప్రవేశాెట్టి,ఈ ఒక ఏడాదికే 8.5 కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు.ఉత్పత్తిఅయినవస్త్రం నాణ్యతా ప్రమాణాలు చూడటం కోసం ప్రభుత్వం జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లను నియమించిందని పేర్కొన్నారు.వారు డబ్బులు ఇచ్చిన వారి వస్త్రాన్ని సెలెక్ట్ చేస్తూ.. ఇవ్వని వారివి పకనపెట్టి పెడుతున్నారని ఆరోపించారు. 1000 మీటర్ల వస్త్రాన్ని ఒక ఘట్టాగా చేసి




గోదాములోని జేటీవోల దగ్గరికి తీసుకెళ్తారని, ఈ క్రమంలో వారు ఒక ఘట్టాకు రూ.80 నుంచి రూ.100 వసూలు చేస్తున్నారని వాపోయారు. 85,000 ఘట్టాలకు రూ.70 లక్షలు, అదనంగా ఒక మ్యాక్స్ సంఘానికి రూ.15,000 చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఏడాదికి జేటీవోలు రూ.90 లక్షల నుంచి రూ.కోటి వరకు వసూళ్లకు పాల్పడుతున్నా చేనేత జౌళి శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డబ్బులు తీసుకుని జేటీవోలు నాణ్యత లేని వస్త్రాన్ని కూడా సెలెక్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని ఆయన పేర్కొన్నారు

# పార్టీ మారితేనే ప్యాక్స్ పదవి పొడిగింపు!



క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ నేతలను పార్టీ మారాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్)కు సంబంధించి బీఆర్ఎస్ తరఫున ఎన్నికైన చైర్మన్ల పదవీకాలం పొడిగించాలంటే కాంగ్రెస్‌లో చేరాలని ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. కాంగ్రెస్‌లో చేరాలంటూ బీఆర్ఎస్ చైర్మన్లకు వేధింపులుకాంగ్రెస్ చైర్మన్లకు ఆర్డర్లు ఇచ్చి..బీఆర్ఎస్‌నేతలకుఇవ్వకుం డాసత యిస్తున్నడీసీవోలుమంత్రిని, ఎమ్మెల్యేనుకలవాలంటూసూచనలు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ నేతలను పార్టీ మారాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులువేధింపులకుగురిచేస్తు న్నారనేఆరోపణలువినిపిస్తున్నాయి. ప్రాథ మిక ...క్స్)కుసంబంధించి బీఆంెఎస్ తరఫున ఎన్నికైనచైర్మన్లపదవీ కాలంపొ డిగించాలంటే కాంగ్రెస్‌లో చేరాలని ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. పార్టీ మారని బీఆర్ఎస్ నేతలకు ప్యాక్స్ చైర్మన్‌గా పదవీకాలం పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వడంలేదని తెలిసింది. రాష్ట్రంలో 904 ప్యాక్స్ ఉన్నాయి. ఈ కమిటీల పదవీకాలం ఆర్నెళ్ల క్రితమే ముగిసింది. గడువు ముగిసిన ప్యాక్స్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం.. ఆయా కమిటీల పదవీకాలాన్ని ఆర్నెళ్లు పొడిగిస్తూ గతంలో ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు కూడా ఆగస్టుతో ముగిసింది. దీంతో మరోసారి ప్యాక్స్‌తోపాటు డీసీసీబీ, టీజీ క్యాబ్ కమిటీల గడువును మరో ఆర్నెళ్లు పొడగిస్తూ ఆగస్టు 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం ప్యాక్స్‌తోపాటు డీసీసీబీల కమిటీలు, చైర్మన్ల పదవీ కాలాన్ని పొడిగించాలి.బీఆర్ఎస్ చైర్మన్లు ఉన్న చోట నిరాకరణకాంగ్రెస్ నేతలు చైర్మన్లుగా ఉన్న ప్యాక్స్‌కు పదవీకాలం గడువు పొడిగింపు ఉత్తర్వులు ఇస్తున్న జిల్లా డీసీవోలు.. బీఆర్ఎస్ నేతలు చైర్మన్లుగా ఉన్న ప్యాక్స్‌కు మాత్రం నిరాకరిస్తున్నట్టు తెలిసింది. దీనిపై సదరు ప్యాక్స్ చైర్మన్లు డీసీవోలను ప్రశ్నించగా.. 'మా చేతుల్లో ఏమీలేదు.. ఎమ్మెల్యేను, మంత్రిని కలవండి. వాళ్లు ఒక్కమాట చెప్తే వెంటనే ఆర్డర్ ఇస్తాం' అని చెప్తున్నట్టు తెలిసింది. ఈ విధంగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాలంటూ ఒత్తిడి చేస్తున్నట్టు చెప్తున్నారు. ఇందుకు సంబంధించి రాయబారాలు పంపిస్తున్నారని, పార్టీలో చేరితే వెంటనే పదవీకాలం పొడిగింపు ఉత్తర్వులు ఇస్తారని లేనిపక్షంలో పెండింగ్‌లో ఉంటుందని చెప్తున్నట్టు తెలిసింది. ఈ విధంగా కాంగ్రెస్‌లో చేరేందుకు 300 మంది నిరాకరించినట్టు సమాచారం. దీంతో వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్యాక్స్ కమిటీలకు పదవీకాలం గడువు పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వడంలేదని తెలిసింది. ఎమ్మెల్యేలు, మంత్రుల ఒత్తిడి తట్టుకోలేక కాంగ్రెస్‌లో చేరిన వారికి పొడిగింపు ఇచ్చినట్టు సమాచారం. వాస్తవానికి ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా ప్యాక్స్ కమిటీలకు పదవీకాలం పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ బెదిరింపు, ఫిరాయింపు రాజకీయాలకు తెరలేపిన సర్కారు.. దశల వారీగా ఉత్తర్వులు ఇవ్వడంపై తీవ్ర విమర్శలొస్తున్నాయి

# అంగట్లో సరుకులుగా గ్రూప్-1 పోస్టులు

**పలువురు మంత్రులే నేరుగా కోట్లాది రూపాయలు**

**డిమాండ్ చేసిన అంశంపై నిజాలు నిగ్గు తేల్చాలి**

**అవకతవకలపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి**

**గ్రూప్-1పై చర్చించడానికి ప్రత్యేక అసెంబ్లీ పెట్టాలి**

**మళ్లీ మొదటి నుంచి పరీక్ష నిర్వహించాల్సిందే: కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వం అంగట్లో సరుకులుగా గ్రూప్-1 పోస్టులను అమ్ముకొని నిరుద్యోగుల గొంతు కోసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూప్-1 అభ్యర్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్టు వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి. జుడీషియల్ విచారణ జరపించాలి. హైకోర్టు ఆదేశించినట్టుగా గ్రూప్-1 పరీక్షను మళ్లీ తాజాగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అంగట్లో సరుకులుగా గ్రూప్-1 పోస్టులను అమ్ముకొని నిరుద్యోగుల గొంతు కోసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి కష్టపడి, తమ విలువైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని వెచ్చించి పోటీ పరీక్షలు రాసే నిరుద్యోగుల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం కోసింద ని తూర్పారబట్టారు. తెలంగాణ యువత నమ్మకాన్ని రేవంత్ సర్కారు వమ్ము చేసిందని మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో ఫెయిలైన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించబోదని అన్నారు. గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులను డిమాండ్ చేసినట్టు పలువురు విద్యార్థులు మీడియాలో చేస్తున్న ఆరోపణలపై కేటీఆర్ గురువారం ఒక ప్రకటనలో స్పందించారు. డబ్బులుచేతులుమారాయనే ఆరోపణలపై ప్ర భుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మం త్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం గ్రూప్-1అభ్యర్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణల నేపథ్యంలో జ్యుడీషియల్ విచారణ జరుగాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.హైకోర్టుఆశించి నట్టుగా గ్రూ ప్-1 పరీక్షను మళ్లీ, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.విచారణద్వారానిరు ద్యోగ ులకున్యాయంచేకూర్చడమే కాకుండా,భవిష్యత్తులోఇలాంటి అక్ర మాలు పునరావృతం కాకుండా



నిరోధించినట్టు అవుతుందని తెలిపారు.అవకతవకలకు అవినీతే కారణంకాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, కాసుల కకుర్తి గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో అనేక అవకతవకలకు కారణమయ్యాయని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, కానీ కాంగ్రె స్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని ఒక వ్యాపారంగా మార్చిందని ఆరోపించారు. అందుకే పోస్టులను అమ్ముకున్నదని పలువురు విద్యార్థులు చేస్తున్న ప్రభుత్వం ఫెయిలై యువత న మ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందని, ఈ వైఫల్యా న్ని యువత ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏడాదిలోపే రెం డు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటుచేసి చర్చించాలని డిమాండ్ చేశారు. మాటలతో కాకుండా చేతల్లో చూపించి యువత ఆశలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు

# తిరుమలకు చేరుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రినిర్మలా సీతారామన్‌గురువారం సాయంత్రం తిరుమలకచేరుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో తిరుమలకు వచ్చిన మంత్రికి గాయత్రి రెస్ట్‌హౌజ్‌లో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. మంత్రిని కలిసిన వారిలో సీవీఎస్‌వో మురళికృష్ణ, డిప్యూటీ ఈవో భాస్కర్, ఓఎస్డీ తదితరులు ఉన్నారు

# శ్రీశైల క్షేత్రం సుందరీకరణకు కృషి : ఈవో శ్రీనివాసరావు



పర్యావరణ పరిరక్షణతో పాటు క్షేత్రాన్ని సుందరీకరించేందుకు క్షేత్ర పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు ఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు 30శాతం దేవతా మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు క్షేత్రాన్ని సుందరీకరించేందుకు క్షేత్ర పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు ఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు 30శాతం దేవతా మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా గురువారం భ్రామరీ పుష్పవనంలో బిల్వమొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటికే భ్రామరీ పుష్పవనంలో మహాబిల్వం మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 2వేల బిల్వ మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను విరాళంగా నెల్లూరుకు చెందిన ఎన్‌డీఆర్ గ్రూప్ చైర్మన్ ఎన్ ఆదికేశవులు రెడ్డి అందజేశారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ ముగిసేలోగా కనీసం 5వేల మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఇప్పటికే పలుచోట్ల సుమారు 3వేల మొక్కలను నాటినట్లు తెలిపారు. పలుచోట్ల దేవతా వృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, ఉద్యానవనాల్లో పూలమొక్కలు, సుందరీకరణ మొక్కలు నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించామన్నారు. దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటుతున్నట్లు వివరించారు. పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయట ప్రదేశాలు నీడనిచ్చే చెట్లు నాటేలా ఏర్పాటు చేశామన్నారు. వలయ రహదారికి ఇరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటిస్తామన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికాలను ఆదేశించారు. మొక్కలు నీటిని పోయడంతో పాటు వాటికి ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆదికేశవులురెడ్డి మాట్లాడుతూ స్వామివారి నిత్యకైంకర్యానికి వినియోగించుకునేందుకు వీలుగా 2వేల బిల్వం మొక్కలను దేవస్థానానికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఎస్ లోకేశ్, సిబ్బంది పాల్గొన్నారు

# 108, 100, 112 మాత్రమే కాదు

**మరెన్నో ఎమర్జెన్సీ నెంబర్లు, వీటిల్లో మీకెన్ని తెలుసు?**




మనందరికీ సాధారణంగా తెలిసిన నంబర్లు 108, 100 – తెలియని ముఖ్యమైన నంబర్లు మరెన్నో – అత్యవసర సేవల టోల్?ఫ్రీ నంబర్లను తెలుసుకుందాం ఇలా తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవల కోసం వివిధ టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉన్నాయి. మనందరికీ 100, 108 ఈ నంబర్లు మాత్రమే తెలుసు. ఇవే కాకుండా ముఖ్యమైనవి మరెన్నో అత్యవసర సేవలు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిని సంప్రదిస్తే ఆ పరిస్థితుల్లో కాస్త ఉపశమనం పొందొచ్చు. అవేంటో తెలుసుకొని ముందే జాగ్రత్తపడండి.

**102 :** ఇది బాలింతలు, పిల్లలకు వైద్య సహాయాన్ని వేగంగా అందించటం కోసం కేటాయించారు. ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్స్ సాయం కోరినా సంబంధిత సిబ్బంది స్పందిస్తారు. నిత్యం అందుబాటులోనే ఉంటూ సేవలందిస్తోంది.

**1100 :** మీ సేవా కేంద్రాల్లో అందిస్తున్న సేవల్లో ఏవైనా లోపాలుంటే ఫిర్యాదులు చేస్తే, వాటికి పరిష్కారం లభించనుంది. సేవలకు సంబంధించిన ఛార్జీల వసూళ్ల గురించి పూర్తి సమాచారం చెబుతారు.

**1912 :** విద్యుత్తు సమస్యలు ఉత్పన్నం అయితే వినియోగదారులు సంబంధిత శాఖను సంప్రదిస్తే వారి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సమస్యలతో పాటు సిబ్బంది చేతివాటంపై ఫిర్యాదు చేసే అవకాశాన్ని దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్?) అందుబాటులోకి తీసుకొచ్చింది.

**1916 :** గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సమస్య తలెత్తితే వెంటనే టోల్? ఫ్రీ నంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. సంబంధిత అధికారులు సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తారు.

**1098 :** బాల్య వివాహాలు, బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసు నమోదు చేసి బాలలకు విముక్తి కల్పిస్తారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ఇది పనిచేయబడుతుంది.


**14567 :** వృద్ధుల సంక్షేమం కోసం సంకల్పించింది. పింఛన్లు, ఆరోగ్య సమస్యలు పరిష్కరించే విధంగా సదుపాయాలు ఉన్నాయి.

**1930/155520 :** సైబర్ నేరంలో డబ్బు పోగొట్టుకున్నప్పుడు ఈ నంబర్లను వేగంగా సంప్రదించాలి. ఎంత వేగంగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా అధికారులు డబ్బు జమ అయిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్? చేసే అవకాశం ఉంది.

**112 :** అన్ని రకాల అత్యవసర సేవలు ప్రధానంగా పోలీసు సాయం, వైద్య, అగ్నిప్రమాదాలు ఫోన్ చేసిన పది నిమిషాల్లో సర్వీస్? అందేలా చూస్తారు. దేశవ్యాప్తంగా ఇదే నంబరు అత్యవసర సేవల నంబర్‌గా కొనసాగుతుండగా, తెలంగాణలోనూ దీనిని అందుకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ) కేంద్రంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఈఆర్ఎస్ఎస్) రూపంలో ఈ వ్యవస్థ సేవలందిస్తోంది. ఈ కేంద్రంలో 24 గంటలూ పనిచేసేలా అవసరమైన మేరకు సిబ్బందిని నియమించారు. అగ్నిప్రమాదాలు, రోడ్డుప్రమాదాలు, నేరాలు, భౌతికదాడుల్లాంటి ఘటనలు చోటుచేసుకున్న సందర్భాల్లో బాధితులు ఈ నంబర్‌కు డయల్ చేసి ఆయా విభాగాల నుంచి తక్షణ సహాయం పొందేలా వ్యవస్థను రూపొందించారు.

**1800-180-1551 :** దేశవ్యాప్తంగా రైతుల సమస్యలు, సందేహాలు తీర్చేందుకు కిసాన్ కాల్ సెంటర్ (కేసీసీ) టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంటూ పలు సేవలందిస్తుంది. వారానికి ఏడు రోజుల పాటు రైతులకు సమాచారాన్ని అందిస్తూ పనిచేస్తుంది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారు.

## ఇలా చేస్తే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు!




నడక.. ఆరోగ్యానికి దివ్యౌషధం! అత్యంత ప్రభావశీలమైన వ్యాయామం! అయితే, మామూలుగా నడిచేకన్నా.. వెనక్కి నడవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు నిపుణులు. సాధారణంగా వాకింగ్ చేసేటప్పుడు.. శక్తి అనేది చీలమండ నుంచి పుడుతుంది. అదే.. వెనక్కి నడిచే సమయంలో తుంటి, మోకాళ్ల నుంచి శక్తి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పు శరీరంలో అనేక ప్రయోజనాలను అందిస్తుందని అంటున్నారు. వెనక్కి నడవడం వల్ల నడకలో సమతుల్యత, వేగం మెరుగుపడుతుంది. రివర్స్ వాకింగ్.. కార్డియోరెస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందట. అంటే, వ్యాయామం చేసేటప్పుడు గుండె, ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా గ్రహించడానికి తోడ్పాటు అందిస్తుంది. రివర్స్‌లో నడవడం వల్ల మోకీలు, మోకాళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక రోజూ వ్యాయామం చేసేటప్పుడు 10 15 నిమిషాలు వెనక్కి నడిస్తే.. ఎముకలు దృఢంగా తయారవుతాయట. బోలు ఎముకల వ్యాధి బారినుంచి తప్పించుకోవచ్చుట. మామూలు వాకింగ్‌తో పోలిస్తే.. వెనక్కి నడవడం వల్ల కొలెస్ట్రాల్ ఎక్కువ మొత్తంలో కరుగుతుందట. రివర్స్ వాకింగ్.. మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపుతుంది. అందుకే, పిల్లలకూ ఇలా వెనక్కి నడవడం నేర్పించాలనీ, దానివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. వారి ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని చెబుతున్నారు. అయితే, మొదట్లో వెనక్కి నడవడం కష్టంగానే ఉంటుంది. రోజూ 10 %-% 15 అడుగులు వెనక్కి నడుస్తూ.. ఆ తర్వాత పెంచుకుంటూపోతే అలవాటు అవుతుంది.

## సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది? చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రొటీన్, విటమిన్-సి, డి, జింక్, బీటా కెరాటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళ్లు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రొటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. చికెన్‌ను జోడించినా మాంసకృత్తులు అధికంగా శరీరానికి అందుతాయి. దాల్చిన చెక్క, ఆకు, మిరియాల పొడిలాంటి దినుసులు దీనికి సుగంధంతోపాటు మరిన్ని సుగుణాలను జోడిస్తాయి. అల్లం, వెల్లుల్లిలాంటివీ ఉండటంతో రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇక, ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి అన్నమాట!

## చీమల దండు నేర్పే ట్రాఫిక్ పాఠాలు!



చీమలకూ ట్రాఫిక్ సెన్స్ ఉంటుందని, అవి సమన్వయంతో, తెలివిగా ప్రయాణిస్తాయని ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ ట్రెన్టోకు చెందిన పరిశోధకులు గుర్తించారు. ప్రొఫెసర్లు మార్కో గెరియ్యేరి, నికోలా పుగ్నో నేతృత్వంలో చీమలదండు ప్రయాణంపై నిర్వహించిన అధ్యయనం వివరాలు 'ట్రాన్స్‌పోర్టేషన్ రిసెర్చ్ ఇంటర్‌డిసిప్లీనరీ పెర్స్‌పెక్టివ్స్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. డీప్ లెర్నింగ్ ద్వారా చీమల ప్రయాణతీరును గమనించారు. ప్రయాణంలో చీమలు ప్లాటూన్‌గా ఏర్పడటం వంటి అనేక వ్యూహాలు పాటిస్తాయని, ఒకే వేగంతో వెళ్తాయని పరిశోధకులు గుర్తించారు. ఎంత రద్దీ ఉన్నా జామ్‌లు కానివ్వవని, ఓవర్‌టెక్ చేయవని తేల్చారు. మన రోడ్లపై వాహనాలు వెళ్లినట్టుగానే చీమలు సైతం ఇరు దిశల్లో ప్రయాణిస్తాయని పేర్కొన్నారు. జామ్‌లను నివారించేందుకు చీమలు అనుసరిస్తున్న పద్ధతులను పట్టణాల్లో ట్రాఫిక్ జామ్‌ల నియంత్రణకు వినియోగించవచ్చని పరిశోధకులు సూచించారు. సెల్ఫ్ డ్రైవ్ వాహనాల తయారీలో చీమల ప్రయాణ వ్యూహాన్ని జోడించి సవాళ్లను అధిగమించొచ్చని పేర్కొన్నారు.

## సింగిల్ డోస్‌తో బ్రెస్ట్ క్యాన్సర్‌కు చెక్!



రొమ్ము క్యాన్సర్ చికిత్స కాలాన్ని గణనీయంగా తగ్గించే కొత్త కృత్రిమ అణువును అమెరికన్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్‌కు చెందిన పరిశోధకులు తయారు చేసిన ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవై అనే కృత్రిమ అణువుకు సంబంధించిన వివరాలు అమెరికన్ కెమికల్ సొసైటీ ప్రచురించే ఏసీఎస్ సెంట్రల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈస్ట్రోజెన్ రెసెప్టార్ పాజిటివ్(ఈఆర్ పాజిటీవ్) బ్రెస్ట్ క్యాన్సర్ బాధితుల చికిత్సకు ఈ కృత్రిమ అణువును వినియోగించవచ్చని, ఒకే డోస్‌తో ఇది చిన్న క్యాన్సర్ కణతులను అంతమొందిస్తుందని, పెద్ద కణుతులను తగ్గిస్తుందని పరిశోధకుడు పాల్ హెర్జెన్‌రోథర్ తెలిపారు. రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో దాదాపు 70 శాతం మందికి ఈఆర్ పాజిటివ్ క్యాన్సర్ ఉంటుందని అంచనా. వీరికి శస్త్రచికిత్స చేసిన తర్వాత దాదాపు 5 -10 ఏండ్ల పాటు హార్మోన్ థెరపీ అందించాలి.

### సైడ్ ఎఫెక్ట్స్ సమస్య లేకుండా..

ఇలా ఎక్కువకాలం హార్మోన్ థెరపీ చేయడం వల్ల రక్తం గడ్డకట్టడం, కండరాల నొప్పి, లైంగిక సమస్యలు, అలసట వంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. వీటి వల్ల 20-30 శాతం మంది రోగులు మధ్యలోనే చికిత్సను వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ కణాలను అంతం చేసేందుకు 2021లో పాల్ హెర్జెన్‌రోథర్ బృందం ఈఆర్ఎస్ఓ అనే కృత్రిమ అణువును తయారు చేసింది. అయితే,దీనితోనూ సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ ఉండటంతో పలు మార్పులు చేసి ఈఆర్ఎస్ఓ-టీఎఫ్‌పీవైను తయారుచేశారు. ఎలుకలకు ఒకే డోస్ ఇవ్వగా చిన్న కణతులు అంతమయ్యాయి. పెద్ద కణతులు కూడా క్షీణించాయి. మనుషులపై దీని ప్రభావాన్ని తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.

# రక్తహీనత సమస్య ఉందా వీటిని తింటే రక్తం ఎక్కువగా తయారవుతుంది



ప్రస్తుతం చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే రక్తహీనత వచ్చేందుకు పోషకాహార లోపమే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. పోషకాలు లేని ఆహారాన్ని తింటున్నందునే చాలా మందిలో రక్తం తగినంతగా ఉండడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం సమస్య చాలా మందికి వస్తోంది. అలాగే ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం అయ్యే విటమిన్ బి12 కూడా చాలా మందిలో లోపిస్తోంది. ఇది కూడా రక్తహీనతకు కారణం అవుతోంది. ఈ క్రమంలోనే కేవలం ఐరన్ మాత్రమే కాకుండా విటమిన్ బి12 ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక రక్తహీనత తగ్గాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### జున్ను, బ్రౌన్ రైస్..

జున్ను నుంచి మనకు విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. కనుక జున్ను పాలు లభించే అసలు విడిచిపెట్టకుండా తీసుకోండి. జున్నును విటమిన్ బి12కు గొప్ప వనరుగా చెప్పవచ్చు. అదేవిధంగా పాలు, పనీర్‌తోపాటు ఇతర పాల ఉత్పత్తుల్లోనూ విటమిన్ బి12 అధికంగానే ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌ను ఎక్కువగా తినాలి. బ్రౌన్ రైస్‌లోనూ మనకు విటమిన్ బి12 సమృద్ధిగానే లభిస్తుంది. ప్రస్తుతం చాలా మంది తెల్ల అన్నాన్ని ఎక్కువగా తింటున్నారు. దీన్ని తినడం వల్ల బరువు పెరగడంతోపాటు డయాబెటిస్ బారిన కూడా పడుతున్నారు. కనుక బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే విటమిన్ బి12 రక్తం తయారయ్యేందుకు దోహదపడుతుంది. అలాగే పలు ఇతర పోషకాలు కూడా మనకు లభిస్తాయి.

### పాలకూర జ్యూస్..

రక్తహీనత అధికంగా ఉన్నవారు రోజూ పాలకూరతో జ్యూస్ తయారు చేసి 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పాలకూర ద్వారా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తకణాలు తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా కూడా రక్తహీనత నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే దీని ద్వారా ఐరన్ కూడా మనకు ఎక్కువగానే లభిస్తుంది. కనుక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగుతుంటే రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

### దానిమ్మ పండ్లు..

దానిమ్మ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటే రక్తం అధికంగా తయారవుతుంది. లేదా ఈ పండ్ల జ్యూస్‌ను అయినా సరే రోజుకు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ గుప్పెడు కరివేపాకులను దంచి ఆ మిశ్రమాన్ని మజ్జిగలో కలిపి తీసుకుంటుండాలి. దీంతో రక్తాన్ని పెంచుకోవచ్చు. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తయారయ్యేలా చేసేందుకు గాను తోటకూర కూడా ఎంతగానో పనిచేస్తుంది. తోటకూరతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగవచ్చు. లేదా తోటకూరను కూరగా వండుకుని తింటుండాలి. దీంతో రక్తం తయారవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల విటమిన్ బి12 ఇంకా ఐరన్‌ను పొందవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడతారు.

# తాటిబెల్లంలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు రోజూ తినాల్సిందే



మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది.

### రక్తహీనతకు ఔషధం..

తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లంను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవచ్చు.


### ఎముకల ఆరోగ్యానికి..

తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటిబెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి.

### జీర్ణ సమస్యలకు..

తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్దకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్‌ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ తాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక బరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఉన్నది ఒకటే జిందగీ



సంపాదించడం తెలిసినవాళ్లకు ఖర్చు చేయడంపై కూడా అవగాహన ఉండాలి. లేకపోతే ఆదాయం పేరుకుపోతుంది కానీ, ఆనందం మీకు చిక్కకుండా ఎక్కడో కూరుకుపోతుంది! పొదుపు చేసిన సొమ్ము, మదుపు చేసిన మొత్తం మీ ముందుతరాలకు ఇచ్చేస్తే.. మీ తలరాతకు పరులు కూడా జాలిపడే పరిస్థితి వస్తుంది. జీవిత చరమాంకంలో అయినా, ఖుషీ చేయకపోతే ఎలా? ఉన్నది ఒక్కటే జిందగీ! మీ లైఫ్ సుఖాంతం కావాలంటే.. సంపాదించింది ప్లాన్డ్‌గా ఖర్చు చేయడమే మార్గం! ప్రతి మనిషి జీవితం గందరగోళంగానే మొదలవుతుంది. తల్లి కడుపు నుంచి బయటపడగానే ఏడ్చేస్తాం. అది ప్రకృతి ధర్మం కాబట్టి%ౖ% తెలియకపోయినా పాటిస్తాం. ఆకలి కాగానే తల్లిపాలు తాగుతాం. అది సృష్టివింత కాబట్టి.. తెలియకుండానే చేసేస్తాం. పెరిగి పెద్దయ్యేకొద్దీ మనలో ఆలోచనలు మొదలవుతాయి. చేయాల్సింది చేయకుండా ఉండటానికి ప్రయత్నిస్తాం. చేయకూడనివి చేయాలని తాపత్రయపడతాం. అలా తప్పుల మీద తప్పులు చేస్తూ పెరిగి పెద్దవుతాం. ఏళ్లొచ్చాక ఎక్కడ తప్పు చేసినా చెల్లుతుందేమో కానీ, ఆర్థిక విషయాల్లో పొరపాట్లకు తావిస్తే, జీవితం గ్రహపాటుగా మిగిలిపోతుంది. సంపాదించడం చేతకాని వాళ్లు తప్పు చేసే ఆస్కారం ఉండదు. దురదృష్టాన్ని నిందించుకుంటూ, ఇతరుల అదృష్టంపై ఏడుస్తూ భారంగా కాలం వెళ్లదీస్తుంటారు. వీళ్లను బాగు చేయడం ఎవరి తరమూ కాదు! కానీ, బాధ్యతగా బతుకుతూ, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ, కష్టాలకు ఎదురొడ్డి నిలబడి ఒకస్థాయికి చేరుకుంటారు కొందరు. ఈ క్రమంలో కోరికలు చంపుకుంటారు, కష్టాలకు ఎదురీదుతారు, రూపాయి రూపాయి పోగు చేసి సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకుంటారు. జీవితం అంతా కుటుంబం కోసం పనిచేసిన ఈ వ్యక్తులు.. తమకంటూ ఓ లైఫ్ ఉందని అర్థం చేసుకోరు. అలా అర్థం చేసుకున్నవాళ్లు.. ఇదిగో ఈ పార్థసారథి గారిలా జిందగీని ముచ్చటగా ఎంజాయ్ చేస్తారు.

అందుకు ఆయనేం కోట్లు ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క కోటి రూపాయలు పదిలం చేశాడు. పార్థసారథి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేవాడు. పిల్లలను బాగా చదివించాడు. సర్వీసులో ఉన్నప్పుడే పిల్లల పెళ్లిళ్లూ అయిపోయాయి. కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. కూతురు, అల్లుడూ బ్యాంకులో పనిచేస్తారు. రెండేండ్ల కిందట రిటైర్ అయ్యాడు. శేష జీవితం మనవలు, మనవరాళ్లతో ఎంజాయ్ చేయాలని ఫిక్సయ్యాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కలిపితే రూ.కోటి దాకా వచ్చాయి. ఈ మొత్తాన్ని ఏం చేయాలో పార్థసారథికి అర్థం కాలేదు. అప్పటికే ఇల్లు ఉంది. ఒకటి రెండు ఆస్తులున్నాయి. పిల్లలకు తండ్రి సొమ్ము కావాలన్న ఆశ లేదు. 'ఈ కోటి ఏం చేయాలంటూ?' నా సలహా అడిగారు. జీవితం అంతా కష్టపడిన ఆయన్ను 'ఈ కోటి రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని అడిగాను. ముందు కంగారుగా చూసినా.. తర్వాత తేరుకొని 'ఓ ఎస్' అన్నారు. ఈ కోటి రూపాయలను కరిగించకుండా.. జీవితాన్ని ఎంజాయ్ చేసే మార్గం ఉందని చెప్పడంతో.. ఆశ్చర్యంగా చూశారు. ఆ కోటి రూపాయలూ హైబ్రిడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయమని చెప్పాను. ఏటా మే 1వ తేదీన ఆ కోటిపై వచ్చే రిటర్న్స్ మొత్తాన్నీ రూపాయి మిగల్చకుండా విత్‌డ్రా చేసి, ఖర్చు చేయాలనే షరతును ఆయన అంగీకరించారు. అలా ఏడాది (2023-24) తిరిగే సరికి ఆ కోటి రూపాయలపై అచ్చంగా రూ.30 లక్షల రిటర్న్స్ వచ్చింది (మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ ఒడుదొడుకులకు లోబడి ఉంటాయి. అన్నిసార్లూ ఇలా రూ.30 లక్షలు వస్తాయన్న గ్యారెంటీ లేదు. కొన్నిసార్లు తక్కువ రావొచ్చు, అసలేం రాకపోవచ్చు కూడా! అయినా ఈ సొమ్ము వెకేషన్ నిమిత్తం కాబట్టి రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దీని మీద ఆధారపడి లేరు కదా!). అంత పెద్ద అమౌంట్‌ను ఏం చేయాలని మళ్లీ అడిగారు. ఫ్యామిలీతో ఇంటర్నేషనల్ వెకేషన్‌కి వెళ్లమని చెప్పాను. కుటుంబంతో పదిరోజులు రెండు దేశాలు చుట్టొచ్చారు పార్థసారథి. అప్పటికీ రూ.30 లక్షల్లో సగమే ఖర్చయ్యాయి. 'దీన్ని ఏం చేయమంటారు?' అని మళ్లీ సలహా కోరారు. 'కొడుకు, కోడలు, కూతురు, అల్లుడిని పిల్లలతో సహా డిన్నర్‌కు పిలిచి, ఇకపై నేను ఉన్నంత వరకు మీ పిల్లల చదువు ఖర్చు ఎంతైనా బాధ్యత నాదేనని' చెప్పమన్నాను! మార్కెట్ క్రాష్ అయినా, దీర్ఘకాలంలో మీ పెట్టుబడి పదిలంగా ఉంటుంది. రిటర్న్స్‌లో కొంత కోత పడుతుందేమో అంతే! తన పూర్తి పరివారంతో ఏడాదికి ఒక దేశం చుట్టేస్తూ జాయ్‌ఫుల్‌గా లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు పార్థసారథి. మనవలు, మనవరాళ్లనూ చదివిస్తూ మలిసంధ్యలో భారం అనుకోకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందరికీ ఇంత ఈజీగా సొల్యూషన్ దొరక్కపోవచ్చు. కానీ, విదేశాల్లో 'డై విత్ జీరో' కాన్సెప్ట్ ఎప్పట్నుంచో ఉంది. పోయేలోపు ఉన్నదంతా ఖర్చు చేసి లైఫ్ ఎంజాయ్ చేయడమన్నమాట. అలాగని జల్సాలకే ఖర్చు పెట్టాలన్న నియమం లేదు. నలుగురికీ సాయం చేయొచ్చు. పదిమంది ఆకలి తీర్చొచ్చు. ఇలా మీ కష్టార్జితం మీ ఇష్టం వచ్చినట్టు వెచ్చించడం అన్నమాట! పార్థసారథి కూడా ఈ సూత్రాన్నే ఎంచుకున్నారు. వారసులకు ఇవ్వాల్సింది ఆస్తుల మూటలు కాదు. మంచి భవిష్యత్తు. బుద్ధిమంతులు ఏ ఆస్తీ ఇవ్వకున్నా.. హాయిగా బతికేస్తారు. బుద్ధిహీనులకు ఏడు తరాలకు సరిపడా ఆస్తి ఇచ్చినా ఊడ్చిపడేస్తారు. సో, మీ కష్టార్జితాన్ని ఎలా వినియోగిస్తారో ఇక మీ ఇష్టం!!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 13 - 09 - 2025

# లోన్ కట్టకుంటే ఫోన్ లాక్..
# క్రెడిట్‌తో మొబైల్ కొంటే జాగ్రత్త

**కిస్తీ కట్టకపోతే ఫోన్ ఇక వాడలేరు**


**ఫోన్ లాకింగ్‌పై రుణదాతలకు అనుమతినిచ్చే యోచనలో ఆర్బీఐ**

**రుణదాతలకు అనుమతిచ్చే యోచనలో ఆర్బీఐ**

క్రెడిట్‌పై మొబైల్ ఫోన్లు కొన్నాక ఆ రుణాన్ని తీర్చకుండా దాటవేస్తున్నారా?అయితేఆఫోన్లుపనికిరాకుండాపోయేఅవకా శాలున్నాయి జాగ్రత్త. లోన్ ద్వారా మొబైల్స్ కొని, ఆ లోన్ ఎగవేతలకు పాల్పడుతున్నవారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి.క్రెడిట్‌పైమొబైల్‌ఫోన్లుకొన్నాకఆరుణాన్నితీర్చకుండా దాటవేస్తున్నారా?అయితే ఆ ఫోన్లు పనికిరాకుండాపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త.లోన్‌ద్వారామొబైల్స్‌కొని,ఆలోన్‌ఎగవేతలకుపాల్ప డుతున్న వారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి. ఇందులో భాగంగానే మొబైల్ ఫోన్ కొనడానికి తీసుకున్న రుణం చెల్లించకపోతే ఆ రుణం ఇచ్చిన సంస్థలకు సదరు ఫోన్లను లాక్ చేసే అధికారం ఇవ్వాలనిచూస్తున్నది.లోన కిస్తీలు కట్టకపోతే ఏ ఫోన్ కోసమైతే అప్పు ఇచ్చారోదాన్నివినియోగించకుండాచేసేస్తారన్నమాట.మొండి బకాయిలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ ప్లాన్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి.ఫోన్‌లాక్‌ఇలా..లోన్ ద్వారా మొబైల్ ఫోన్ కొంటున్నప్పుడే ఆ రుణంఇచ్చేసంస్థలుసదరు ఫోన్లలో ఓ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి. మీరు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే ఏ సమస్యా లేదు. కానీ ఈఎంఐలను చెల్లించకపోతే మాత్రం ఆ యాప్ ద్వారా మీ రుణదాతలు ఫోన్‌ను లాక్ చేసేస్తారు. దీంతో దాన్ని ఇక మీరు వాడుకోలేరు. ఈ మేరకు ఫోన్-లాకింగ్‌మెకానిజంపైమార్గద ర్శకాలురాను న్నాయి. రుణదాతలతో సంప్రదించి ఆర్బీఐఓతుదినిర్ణయానికివస్తుందని సమాచారం. నిజానికి గత ఏడాదే ఈ ఆలోచన వచ్చిందని, దీంతో త్వరలోనే ఇది అమల్లోకి రావచ్చని కూడా అంటున్నారు. ఇదే జరిగితే చోళమండలం ఫైనాన్స్ వంటిసంస్థలకు ప్రయోజనం చేకూరవచ్చన్న అంచనాలు ఇండస్ట్రీ నుంచి వినిపిస్తున్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్ లోన్లలో 85 శాతం వాటా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలదే. అలాగే లోన్ రికవరీలతోపాటు క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారికీ రుణలభ్యత పెరగవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.పెద్ద ఎత్తున మొబైల్ కొనుగోళ్లుప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లపైనే. ఇందులో 116 కోట్ల మంది మొబైల్ ఫోన్లు వాడుతున్నట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ చెప్తున్నది. ఇక మొబైల్ ఫోన్లు సహా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో మూడింటా ఒక వంతు రుణాలపైనే జరుగుతున్నాయని నిరుడు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ చేసిన అధ్యయనం ద్వారా తేలింది. నిత్యం అప్‌డేట్స్, అధునాతన ఫీచర్లతో రకరకాల ఫోన్లు మార్కెట్‌లో సందడి చేస్తుండటంతో క్రెడిట్ ఆధారంగా మొబైల్ ఫోన్ల విక్రయాలైతే ఏటేటా భారీఎత్తునపెరుగుతున్నాయని సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి.అయితే డిఫాల్టర్లూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక లక్ష రూపాయల దిగువన ఉన్న రుణాలకైతే ఎగవేత రిస్క్ ఎక్కువగా ఉంటున్నది. దీంతోనే ఆర్బీఐ పైవిధంగా అడుగులు వేస్తున్నది. ఇదిలావుంటే లాక్ చేసిన ఫోన్లలో ఉన్న వినియోగదారుల విలువైన సమాచారం చోరీ లేదా దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలపైనా ఆర్బీఐ దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది



# ఇన్ఫీ 18 వేల కోట్ల బైబ్యాక్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నదేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ చరిత్రలో ఒకేసారి ఇంతటి స్థాయిలో బైబ్యాక్ ప్రకటించడం ఇదే తొలిసారి. రూ.5 ముఖ విలువ కలిగిన 2.41 శాతానికి సమానమైన 10 కోట్ల ఈక్విటీ షేర్లను తిరిగి హస్తగతం చేసుకోనున్నది. ఒక్కో షేరుకు రూ.1,800 చెల్లించనున్నది. గురువారం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి నమోదైన షేరు ధర కంటే 19 శాతం ఎక్కువకు కొనుగోలు చేయనున్నది. ఈ బైబ్యాక్ ప్రతిపాదనపై కంపెనీ బోర్డు సమావేశమై అనుమతినిచ్చింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం చివరినాటికి కంపెనీ వద్ద 884 మిలియన్ డాలర్ల(రూ.7,805 కోట్లు) నగదు నిల్వలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని బైబ్యాక్ కోసం వినియోగించబోతున్నది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.51 శాతం నష్టపోయి రూ.1,509.50 వద్ద నిలిచింది. 2017లో సంస్థ తొలిసారిగా బైబ్యాక్‌ను ప్రకటించింది. మళ్లీ ఎనిమిదేండ్ల తర్వాత షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. అప్పట్లో 4.92 శాతానికి సమానమైన 11.3 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఒక్కో షేరుకు రూ.1,150 చెల్లించి మొత్తంగా రూ.13 వేల కోట్ల నిధులను వెచ్చించింది.

# ఎల్ఐసీకి కష్టకాలం.. 70 శాతం వరకు




కోల్పోయిన పెట్టుబడులు బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల ు నష్టపోయాయి. తాజాగా ట్రెండ్లీనే విడుదల చేసిన డాటాలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గతేడాది సెప్టెంబర్‌లో 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నదాంతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేరు 20 శాతం నష్టపోయింది. అలాగే ఈ ఏడాది మార్చిలో 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.715.30కి పడిపోయిన విలువ ప్రస్తుతం ఈ భారీ నష్టాల నుంచి కోలుకున్నది. గడిచిన 200 రోజుల సరాసరి షేరు ధర రూ.865 స్థాయిలో ఉన్నది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోకంపెనీ రూ.2,25,451 కోట్ల ఆదాయంపై రూ.10,957 కోట్ల నికర లాభాన్ని గడించింది.కంపెనీ షేరు ధర రూ.850 నుంచి రూ.920 మధ్యలోనే స్వల్పకాలం పాటు కొనసాగనున్నదని, భవిష్యత్తులో రూ.1,000 మార్క్‌కు చేరుకునే అవకాశం ఉన్నదని దలాల్‌స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ పెట్టుబడులు పెట్టిన 186 సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో 150 సూచీలు రెండంకెల స్థాయిలో పతనాన్ని మూటగట్టుకున్నాయి. వీటిలో వీఎల్ ఈ-గవర్నెన్స్ అండ్ ఐటీ సొల్యూషన్స్, ఫ్లెక్సిటఫ్ వెంచర్స్ ఇంటర్నేషనల్, ఈజీ ట్రిప్ ప్లానర్స్, జైప్రకాశ్ అసోసియేట్, వాక్రెంజ్, సిమెన్స్, జై కార్ప్ షేర్లు 50 శాతానికి పైగా నష్టపోయాయి. 13 షేర్లు 40 శాతం నుంచి 50 శాతం వరకు పతనం చెందాయి. వీటిలో పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, అదానీ గ్రీన్ ఎనర్జీ, ఇండస్‌ఇండ్ బ్యాంకులు ఉన్నాయి.25 వేల పాయింట్ల పైకి నిఫ్టీదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల బాటపడుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరుల్లో ఉత్సాహన్ని నింపింది. ఫలితంగా 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 200 పాయింట్లకు పెరిగిన సూచీ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 123.58 పాయింట్లు అందుకొని 81,548.73 వద్ద నిలిచింది. దీంతోపాటు నిఫ్టీ మూడు వారాల గరిష్ఠ స్థాయి 25 వేల కీలక మైలురాయిని అధిగమించింది.చివరకు 32.40 పాయింట్లు అందుకొని 25,005.50 వద్ద స్థిరపడింది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 837.97 పాయింట్లు, గత ఏడు రోజుల్లో నిఫ్టీ 290.45 పాయింట్లు ఎగబాకినట్టు అయ్యాయి. ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ఇన్ఫోసిస్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి

# వాహన రంగానికి జోష్..



సియామ్ వర్గాలు వెల్లడి కేంద్ర ప్రభు త్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు.న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు. వాహన ధరలు భారీగా తగ్గనుండటంతో అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుత పండుగ సీజన్ అమ్మకాలు రెండంకెల వృద్ధి సాధించనున్నదని ఆశిస్తున్నట్టు సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు.ఎస్టీ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆటోమొబైల్ సంస్థలు ఇప్పటికే తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి కూడా. అలాగే ఎగుమతులు కూడా 14 శాతం ఎగబాకి 7.7 లక్షల యూనిట్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కార్లతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు తిరిగి పుంజుకునేదశకు చేరుకున్నాయని, ప్రస్తుతం సింగిల్ డిజిట్‌లో వృద్ధి నమోదుకాగా, వచ్చే నెల నుంచి రెండంకెల స్థాయిలో ఉంటుందని ఆయన అంచనావేస్తున్నారు

# ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం ట్రేడింగ్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మునుపెన్నడూ లేనివిధంగా 88.35 స్థాయి వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో చూస్తే 24 పైసలు క్షీణించింది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం ట్రేడింగ్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మునుపెన్నడూ లేనివిధంగా 88.35 స్థాయి వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో చూస్తే 24 పైసలు క్షీణించింది. భారత్-అమెరికాల మధ్య టారిఫ్‌ల అంశం.. రూపీపై గట్టిగానే ప్రభావం చూపినట్టు నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ మదుపరుల పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు ఫారెక్స్ ట్రేడర్లు అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు గతకొద్ది రోజులుగా పెరుగుతుండటంతో రూపాయిపై ఒత్తిడి నెలకొన్నదని కూడా పేర్కొంటున్నారు. దిగుమతిదారుల నుంచి డాలర్‌కు భారీగా డిమాండ్ కనిపించింది.ఈ క్రమంలోనే ఒకానొక దశలో 88.49కి రూపీ వాల్యూ పతనమైంది. అయితే చివరకు తిరిగి కోలుకున్నది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ రావడమేఇందుకు కారణంగా చెప్తున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌కూడాఇరుదేశాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు సత్ఫలితాలనిచ్చే దిశగానేసాగుతున్నట్టుతెలిపారు. అయినప్పటికీ వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయాలు, ఆ దేశ ద్రవ్యోల్బణం గణాంకాలు, ట్రంప్ సర్కారు ఆయాదేశాలపైవేస్తున్నప్రతీకార సుంకాలు.. డాలర్ విలువ స్థిరత్వాన్ని ప్రభావితం చేయగలవన్నఅంచనాలైతేఉన్నాయి. కాగా,రూపాయివిలువ ఇంకా పతనమైతే.. అది దేశ ఆర్థిక వ్యవస్థనూ దెబ్బతీయడం ఖాయమనే చెప్పవచ్చు. దిగుమతులు భారమై, ద్రవ్యోల్బణం విజృంభించి, ఆర్బీఐ కఠిన ద్రవ్యవిధానాలతో దేశ జీడీపీ వృద్ధిరేటు మందగమనంలోకి జారుకునే వీలున్నది.




# హైదరాబాద్‌లో హార్ట్‌ఫోర్డ్ టెక్నాలజీ




సెంటర్ అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా మరో మైలురాయికి చేరుకున్నట్టు, టెక్నాలజీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి శేఖర్ పన్నాల తెలిపారు.కృత్రిమ మేధస్సు(ఏఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై మరింత దృష్టిసారించడానికి ఈ సెంటర్ దోహదం చేయనున్నదన్నారు

## ఆగని రూపాయి పతనం.. ఆల్‌టైమ్ కనిష్టానికి..!




రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠస్థాయి88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడికారణంగానేరూపా యివి లువపడిపోతుందని మార్కెట్‌నిపుణులుపేర్కొ ంటు న్నారు. రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడి కారణంగానే రూపాయి విలువ పడిపోతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆగస్టు నుంచి భారత్‌పై అమెరికా సుంకాలు విధించడంతో భారత్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని ప్రభావితం చేస్తున్నాయని రూపాయి పతనం చూపుతోందని.. ఆసియా దేశాలలో రూపాయి బలహీన స్థితిలో ఉండడానికి ఇదే కారణమని చెబుతున్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి నికరంగా 11.7 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు.గత శుక్రవారం రూపాయి 88.36 కనిష్ట స్థాయికి పడిపోయింది. యూఎస్ భారీ సుంకాలు భారతదేశ వృద్ధి, వాణిజ్యాన్ని దెబ్బతీశాయి. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింది. ఈ క్రమంలోనే భారత్, యూఎస్ మధ్య వాణిజ్య అడ్డంకులు తొలగించేందుకు నిరంతరం చర్చలను పరిశీలిస్తున్నాయి. రూపాయి పతనం వేగాన్ని తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకుంటోంది. సెంట్రల్ బ్యాంక్ మార్కెట్లో చురుగ్గానే వ్యవహరిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అస్థిరతను తగ్గించడానికి, ప్రధాన హెచ్చుతగ్గులను నివారించేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయిస్తోందని భావిస్తున్నారు. ఈ జోక్యం ఏదైనా నిర్దిష్ట స్థాయిని నిర్వహించడం కాదని.. క్షీణతను స్థిరంగా ఉంచడం ద్వారా కంపెనీలు, పెట్టుబడిదారుల ఆందోళనను తగ్గించడమని బ్యాంకర్లు పేర్కొంటున్నారు

# ఎన్‌పీసీఐ కీలక నిర్ణయం..!
# యూపీఐ పేమెంట్స్ లిమిట్ భారీగా పెంపు..!




భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. ఇప్పటి వరకు పెద్ద మొత్తంలో చెల్లింపుల కోసం చెక్కులు లేదా బ్యాంక్ బదిలీలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ, తాజా మార్పులతో యూపీఐ ద్వారానే అధిక విలువ కలిగిన లావాదేవీలు జరిపేందుకు మార్గం ఏర్పడింది. ప్రధాన ఉద్దేశం వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం, డిజిటల్ లావాదేవీలను మరింత వేగవంతం చేయడమే ఉద్దేశం. అయితే, వ్యక్తుల మధ్య (పర్సన్ టు పర్సన్) నగదు బదిలీల పరిమితి మాత్రం యథాతథంగా ఉంది. రోజుకు రూ.1 లక్షలు చెల్లించవచ్చు.ఇన్సూరెన్స్ : ఒక్కో లావాదేవీకి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అనుమతి ఉంటుంది.రుణాలు-ఈఎంఐ : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేసే అవకాశం ఉంటుంది.ప్రయాణ రంగం : పరిమితి రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షలు.క్రెడిట్ కార్డ్ బిల్లులు : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.6 లక్షల వరకు చెల్లింపులకు అవకాశం.నగల కొనుగోళ్లు : లావాదేవీ పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంపు. రోజుకి రూ.6 లక్షల వరకు అనుమతి.ప్రభుత్వ సేవలు : పోర్టల్‌లో పన్నులు, డిపాజిట్ల చెల్లింపుల పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెరిగింది.బ్యాంకింగ్ సేవలు : డిజిటల్ టర్మ్ డిపాజిట్లకు పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు.ఈ మార్పులు, వ్యాపార లావాదేవీలు మాత్రమే కాకుండా ప్రయాణాలు, బీమా, రుణ చెల్లింపులు, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లో యూపీఐ మరింత ప్రభావవంతంగా మారే అవకాశం ఉందని ఎన్‌సీపీఐ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఎన్‌సీపీఐ ఆశించిన విధంగా.. ఇది దేశంలోని డిజిటల్ చెల్లింపుల విస్తరణకు నూతన దిశను చూపనుంది.



# ఆడియన్స్ పిచ్చోళ్లా.. ఇంత సపోర్ట్ చేస్తారా?: యంగ్ హీరో

ఈ మధ్యకాలంలో టాలీవుడ్ సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతున్నాయి. భారీ అంచనాలతో వచ్చిన స్టార్ హీరోల సినిమాలు సైతం సరిగ్గా ఆడడం లేదు. ఇలాంటి సమయంలో తక్కువ బడ్జెట్ వచ్చిన చిన్న సినిమా 'లిటిల్ హార్ట్స్' భారీ విజయం సాధించింది. మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన ఈ చిత్రం రిలీజైన తొలిరోజే(సెప్టెంబర్ 5) హిట్ టాక్ తెచ్చుకొని.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో మౌళి మాట్లాడుతూ ఈ సినిమా ఇంత పెద్ద విజయం సాధిస్తుందని ఊహించలేదని అన్నారు. 'ఆడియన్స్.. పిచ్చోళ్లా మీరు. ఒక మంచి సినిమా వస్తే ఇంత సపోర్ట్ చేస్తారా. మేము అస్సలు ఊహించలేదు. మంచి సినిమా చేశామని తెలుసు. తొలి వారం కొంతమంది చూస్తారు. మౌత్ టాక్‌తో రెండో వారం నడుస్తుందేమో అనుకున్నాం. అలా అనుకొనే గట్టిగా ప్రమోషన్స్ చేశాం. అయినా కూడా ప్రేక్షకులు థియేటర్స్‌కి వస్తారా రారా అనుకున్నాం. కానీ ప్రీమియర్స్, ఫస్ట్ రోజు..థియేటర్స్ అన్ని నిండిపోయాయి. ఫస్ట్‌డే రూ.2.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఇది మా సినిమా బడ్జెట్ కంటే చాలా ఎక్కువ. పిచ్చోళ్లం అయిపోయాం. మమ్మల్ని నమ్మి సినిమాకు వచ్చిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. ఈ వారం ఎన్నిసార్లు ఏడ్చానో నాకే తెలియదు. ఇంత ప్రేమ ఎందుకు చూపిస్తునారనో నాకే అర్థం కాలేదు. ఎవరైనా సినిమా బాగోలేదని కామెంట్ పెడితే.. వాళ్లను తిడుతూ రిప్లై ఇస్తున్నారు. రవితేజ, నాని మొదలు ఇండస్ట్రీ పెద్దలంతా మా సినిమాను మెచ్చుకుంటూ ట్వీట్స్ చేశారు. చాలా సంతోషంగా ఉంది. ఇలానే కష్టపడి మంచి సినిమాలు తీస్తానని అందరికి మాట ఇస్తున్నా' అన్నారు. సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సింజిత్ యెర్రమల్లి సంగీతం అందించారు. 2009-2020 మధ్యకాలంలో జరిగే టీనేజ్ లవ్‌స్టోరీ ఇది. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది. యువత బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

# 'సిద్ధు జొన్నలగడ్డ' కొత్త సినిమా.. రొమాంటిక్ టీజర్ చూశారా?



'తెలుసు కదా' సినిమా నుంచి క్లాసిక్ టీజర్ విడుదలైంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా చిత్రంలో హీరోయిన్‌గా రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబరు 17న విడుదల కానుంది. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' వంటి హిట్ చిత్రాల తర్వాత ఆయన నటించిన మూవీ జాక్ నిరుత్సాహపరిచింది. దీంతో 'తెలుసు కదా' మూవీపైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఇందులో వైవా హర్ష కీలక పాత్రలో నటించారు. తమన్ సంగీతం అందించారు.



# ఈ సినిమా దెబ్బకు బాక్సాఫీస్ షేక్ మామ.. 30 కోట్లు పెడితే 115 కోట్ల కలెక్షన్స్..

దాదాపు ఏడాది క్రితం విడుదలై థియేటర్లలో సునామీ సృష్టించింది. తక్కువ సమయంలో రికార్డులతో సత్తా చాటింది. కేవలం 30 కోట్లతో నిర్మించిన ఈ మూవీ పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.115 కోట్లకు పైగా వసూల్లు రాబట్టింది. యానిమల్, లక్ష్యస్ కిల్ వంటి హై-బడ్జెట్ యాక్షన్ చిత్రాలు ఆధిపత్యం చెలాయించే సినిమాటిక్ ల్యాండ్‌స్కేప్‌లో, నిరాడంబరమైన బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఆశ్చర్యకరమైన విజయాన్ని సాధించింది. ఇది సంవత్సరంలో అత్యంత హింసాత్మక చిత్రంగా నిలిచింది. ఆ సినిమా పేరు మార్కో. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించారు. డిసెంబర్ 2024లో తెలుగు, హిందీ, తమిళ భాషలలో విడుదలైన మార్కోను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. తక్కువ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 115 కోట్లకు పైగా వసూలు చేసి, భారతీయ బాక్సాఫీస్ నుండి రూ. 60.27 కోట్లు వసూలు చేసింది. మార్కో విజయంతో చిత్రనిర్మాతలు సీక్వెల్ 'మార్కో 2' చిత్రాన్ని రూపొందించాలని నిర్ణయించుకున్నారు. ది మలయాళ సినిమా పరిశ్రమలో సంచలన విజయం సాధించిన సినిమా.



# 'కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు

**హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్**

భైరవం తర్వాత హీరో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ నటించిన సినిమా కిష్కింధ పురి. అనుపమా పరమేశ్వర్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. 'నేను ఆడియన్స్ కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్ గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్ లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్ యానిమల్ కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్ ని అద్భుతంగా డిజైన్ చేశారు. మైండ్ బ్లోయింగ్ గా ఉంది. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. థ్రిల్లర్ జానర్ లో చేసిన రాక్షసుడుకి చాలా మంచి అప్లోజ్ వచ్చింది. మహిళ ప్రేక్షకుల నుంచి కూడా సినిమాకి గొప్ప ఆదరణ లభించింది. చాలా రోజుల తర్వాత కిష్కింధపురి తో ఒక స్ట్రైట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి' ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది' 'దర్శకుడు కౌశిక్ కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహు గారు ఆడియన్స్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్ గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. ఈ సినిమా చేయడం చాలా ప్రౌడ్ గా ఉంది. సినిమాని ఇలా కూడా తీయొచ్చా అనిపించేలా చేసిన సినిమా ఇది. ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. మొత్తం ఆర్గానిక్ గా చేసిన సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడో చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇక అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మా ప్రొడక్షన్ లో చేసిన కాంచన లాంటి సినిమాలు చాలా ఎంజాయ్ చేశాను. టీనేజ్ లో ఉన్నప్పుడు కూడా హారర్ సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాని టీనేజ్ ఆడియన్స్ కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది.

# బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ 'రంగీలా' రీ-రిలీజ్.. ప్రకటించిన రామ్ గోపాల్ వర్మ




బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 08 నాటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. 'రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.